The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper for H. E. H. The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

తూప్రుబజారు, హైద్రాబాదు, (దక్కన్.)

ప్రతి సోమ, గురువారములు ప్రకటింపబడును

సం॥చందారూ ౬-౦-౦
అర్థ ,, ,, ౩-౦-౦
విడి ప్రతిక ౦-౧-౦

GOLKONDA PATRIKA

HYDERABAD, Dn. THURSDAY 17-5-1934

103455

ప్రాతపత్రికకు
వెల ప్రత్యేకము

సంపుటము ౯ } శా.శ.౧౮౫౬ శ్రీ భావనామసం॥ నిజవైశాఖ శు॥ ౪ గురువారము ౧౩-౨-౪౩ ఫ. { సంచిక ౩

మా చిన్న కథ

నా దేశపు బట్ట

(మాణిక్యరావుగారు)

నెపోలియన్ బోనపార్టు ఫ్రాన్సుదేశము నేలుచున్నాడు. రాజ్యకాంక్ష ఈతనికి మెండు. తదితర భూపతులనోడించి, వారినిమడంచి, తానే సప్తఖండాధీశుని గావలయునను యాశ వీక్షించుచుండెను. స్పెయిన్ రాజధానియగు "మాడ్రిడ్"పై నేడు ఫ్రాన్సు పతాకము శోభించుచున్నది.

"ఇటలీ" స్వాతంత్ర్యమును గోలుపోయి ఫ్రాన్సు యాధిపత్యము నొప్పుకొనియె. మెట్టుకు, నెపోలియను ముఖ్యముగ వైరోపాఖండము నల్లకల్లోలముగావించె .. ఇంతేల, నెపోలియను, యుద్ధకళాప్రపూర్ణుడు. అసాధారణప్రతిభావిశేషుడు.

II

ఇప్పుడు నెపోలియను విజయతారకలు యశోమండలముపై ప్రజ్వలించుచున్నవి. జర్మనీ యాతని శతఘ్నులధాటికు తాళలేక అమూల్యరత్నమగు స్వాతంత్ర్యము నర్పించినది. ...బలిమిపై ..చేయునదేమియు లేక .. హాహాకారము సల్పుచు... ... ...

నెపోలియను విజయమంది జర్మనీస్వాతంత్ర్యమంటగల్పి, (హరించి) ఇందుకు బదులుగా జర్మనీ దేశమాతకు వైధవ్యంబు కానుకగా నొసంగి ఫ్రాన్సు దేశాభిముఖుండై యేగుచుండెను.

దేశభక్తిగల యొక సాధారణ జర్మనీ కృషీకుడీ దుస్థితిని భరింపలేకుండెను. ప్రస్తుతమాతృదేశపు యధోస్థితి, నెపోలియను దుండగము నవయావనుడును, దేశసేవా సక్తుడును, పరితరక్త నాళము స్వాతంత్ర్యేచ్ఛ, రక్తముచే నిండినవాడును నగు యా కృషికునికి దుర్భరమయ్యెను. అంత నిట్టి మహాపరాభవ పరిహారముగావింప శత్రువునంతమొందింప నిశితకృపాణముం జేబూని వైరిరక్తముం జూచిగాని నేమరలనని గృహమున్వీడె. నాకనులపండువు ఎదిరి శత్రురక్తమెపుడు గాంతునా యనియనుకొంచు త్రోవనడచె.

శూరాగ్రేసరుడు, శత్రు భీకరుడు, విజయోపలబ్ధుడగు నెపోలియను పడకటింట నిద్రించుచుండెను. . నిద్రా! నిద్రా! ఎంతదివ్యశక్తిగలదానవే! మేము! మేము! యని మీసములపై దూచువారిచేయి, దోమనైన లేవజాలనీయవు గదా! మృగరాజు గర్వమడంచినదానవు నీవుగాక వేరుజంతువులా? అట్టులే లోకభీకరాకారుండగు నెపోలియను నిద్రావస్థలో సామాన్యకృషికునిచేనైన మృత్యువాతబడడా!...జర్మనీకృషీకుడు, మనోవాంఛదీర్చుకొన నెపోలియను పడకగది ప్రవేశించెను. ఒరనుండి యాయుధము దీయ యతనిచేయి యప్రయత్నముగా తీవ్రప్రయత్నముగావించుచునే యుండెను...ఇంతలో నొకచేయాతని మెడను బట్టుకొనియె. ప్రక్కలకుజూడ నిద్దరుభటులాయుధపాణులై వేచియుండిరి...దుర్దశగల కృషికునికి బంధనప్రాప్తిగలిగె .. ఈ జన్మమునకై కారాగృహమే నివాసస్థలముగా నియమింపబడియె.

III

స్టబ్సు(Stubs) కారాగృహవాసియై రెండువత్సరములయ్యె. ఈతనిమిగతజీవితము కఠినము దుఃఖభరితము .చలిమెండుగానుండెను, స్టబ్సువస్త్రములు చినిగి చిందరయైయుండెను చలిబాధ యధికమగుచునే యుండెను ఒకనాడతనికష్టమును జైలరుతో జెప్పుకొన నాతడు వస్త్రములదెనేగెను.

IV

జైలరెపుడువచ్చునా యని స్టబ్సు కారాగృహము కిటికీగుండ నెదురుజూచుచుండెను. జైలరు వస్త్రపేటికతో ప్రవేశించి, దానినిచ్చెను. స్టబ్సు పేటికను కడుయాసతో పుచ్చుకొని వస్త్రముల పలుమారువిప్పి పరీక్షించెను.. ముఖముజూడ యసమానము జెందినటులుండెను. ,,నాయాసలు నట్టేట పుట్టిముంచినటులౌనా? యని తనలోననుకొని ,,ఈవస్త్రము లేదేశపువి?,, యని జైలరును ప్రశ్నించెను.. ,,నీవేదేశమున బంధింపబడితివో, యాదేశపువే యీగుడ్డలు,, అనియుత్తరమిచ్చెను.

స్టబ్సు ముఖము మితిమీరెను, [illegible] యాతని నావరించెను. విచారాంబుధిలో మునిగియుండెను .. ఎంతోసేపటికి మీరు వస్త్రములివ్వదలచిన, నాదేశపువే నిచ్చిన బాగుండును గదా! అవియే నాకుపయోగపడును. యని జైలరుతోననెను. ఈ వాక్యము జైలరు హృదయభేదనము గావించె. అతడును చింతించెను. కాని దాదెచ్చిన వస్త్రముల నుపయోగింప చాల బోధించెను.

స్టబ్సు కర్ణంబులు జైలరువాక్యంబుల వినుచున్నచో నతని యంతరాత్మ ,,పరదేశ వస్త్రములపై ధిక్కారము,, యనునాదముమారుమ్రోగించుచుండెను. ,,అశాశ్వత శరీర రక్షణకై కించిత్సౌఖ్యమునకై విదేశవస్త్రధారణ మెన్నటికిం దగదు, అది పిఱికిపందల లక్షణము ,, యని యుద్బోధించుచుండెను కాన స్టబ్సు వస్త్రపేటిక నిచ్చివేసెను.

V

నీటిని మంచుజేయు చలి స్టబ్సు కష్టతర దివసంబుల కఠినతమము గావింపుచుండెను. ఈస్థితి జైలరుకు జాలిపుట్టించెను. ఆనాటినుండి స్టబ్సును గౌరవదృష్టితో జూచుచుండెను. వస్త్రహీనుని కష్టముజూడజాలక ,,ఫ్రాన్సు దేశపుబట్టల నేల నుపయోగింపవు?,, యనియొకనాడడిగెను. ఈమాట వినుటతోడనే స్టబ్సు ముఖమండల మరుణోదయకాలపు ఆకసమువలె నెఱ్ఱవారెను పౌరుషము తాపము, దుఃఖము యొకేసారి యావరించెను దుఃఖాతిశయంబున నేమియు మాటాడజాలకుండెను. తదేకదృష్టితో జైలరుముఖమును వికారదృష్టితో జూచుచుండెను. శరీరము కంపమొందజొచ్చెను. పెదవులు వణక మొదలిడెను. ,,అప్డే మనోభావములు పొంగి, పొరలిపొరలి వచ్చుచుండెను. అంత ,,ఏదేశపుచక్రవర్తి నాదేశమును పాడుచేసెనో! శాంతిని హరించెనో! ఎందరో జర్మనీ నారీమణుల వైధవ్యంబునకు గారణుడో! ఎందరో బాలబాలికల పితృహీనగావించెనో! ఏదేశపు సైనికుల కత్తివాట్లతో నా దేశపు రాజధాని రక్తసిక్తమయ్యెనో! ఏదేశపు శతఘ్నిధాటలకు దివ్యభవనంబులు మొదలు నిరుపేద కుటీరంబులవరకు కూలినాశనమయ్యెనో!...ఆదేశపువస్త్రముల నేనిటులవాడుదును? అది యపురుషార్థము. వీరత్వమునకు కొట్టు. నాదేహము చలిచే పగిలి రక్తము ప్రవహించుగాక. నేమృతినొందిననేమి? నాదేశద్రోహులచే నేయబడినవస్త్రముల ధరింపనొల్ల. జర్మనీ దేశద్రోహిని కానొల్ల,,యని యనుచుండ స్టబ్సు కన్నీరు ధారలుగా గారజొచ్చెను. మనోనేత్రము మాతృదేశపు యథానంతర స్థితిని జూచుచుండెను.

జైలరు జాలిగొనియెను. స్టబ్సు కోరికన్యాయోతరముగాదని యాతనికి గట్టిగా దెలియును. ఏలనన ఈతడును యొకప్పుడీ కరినఘడియల గడిపియుండెను. తానేమి జేయగలడు? కారాగృహనిబంధనలకు బద్ధుడైయుండెను.

VI

ఈసమాచారము తెలిసినంతనే, నెపోలియనుకోపమునకు మితిలేకుండెను. క్రోధానల జ్వాలల మహాప్రళయముగా వెడలగ్రక్కుచు, తనకు అగౌరవమయ్యెనని, చిందులు ద్రొక్కుచు స్టబ్సుదేశభక్తికి, ఉరిశిక్ష కానుకగా నొసంగెను.

VII

స్టబ్సు అంత్యఘడియ సమీపించుచుండెను జైలరు నెపోలియను ఆజ్ఞ (యురిశిక్ష) వినిపించెను. అదేమోకాని, స్టబ్సు శిక్షవార్త విని నుంతైన చలింపలేదు. ఇంకా జైలరునుజూచుచు, నన్నునవ్వు పెదవులపై నాడించెను. తనదేశము కై రిపునిచే వాని శోకంబునసే, ప్రాణంబులవిడుచు భాగ్యము లభించెగదాయని మురియుచుండెను. తానేగాక తనదేశముగూడ ముగువగలదనినమ్మియుండెను. ఇప్పుడు స్టబ్సు ముందువచ్చెడి కష్టముల భరింప శాంతముగా వేచియుండెను. ఇపుడు చలికిగాని, ఉబ్బరమునకుగాని స్టబ్సును బాధించునంతటి శక్తి లేకుండెను కారణ మేమన అతడు దేశసేవాశక్తి మధువుంగ్రోలి మత్తిల్లియుండెను.

VIII

నేడు స్టబ్సుఆత్మ కిక్కడి కష్టములతో విముక్తి జెందుదివసము. గృహంబును, దేహమును శాశ్వతముగా వీడుదినము...జైలరు (అంత్యవాంఛ నడిగెను స్టబ్సు పూర్తిజేయ నమ్మిక కలుగజేసిన జెప్పుదునన ప్రయత్నించెదనని జైలరు బదులుపలికెను — అంత ,,నే యురిదీయబడిన పిమ్మట నన్ను ఫ్రాంసులోనే బూడ్చివేసినను, పైగప్పుబట్టమాత్రము జర్మనీదే వాడుడు ఇదియేనా యంత్యవాంఛ"యని స్టబ్సు పలికెను. జైలరీవాక్యమున్విని చకితుడయ్యెను. మౌనము ధరించెను. మౌనమంగీకార సూచకమా? లేక యనంగీకారముదెల్పుచున్నదా? ,,నా తుదిఇచ్ఛనైన పూర్తి జేయరా?"యని స్టబ్సుఅన జైలరు చింతాకులితమానసుండై తిన్నగావెళ్లెను.

IX

ఉదయమునుండి స్టబ్సుమనము దేశభక్తిరంగమునందపూర్వపాత్రధరించియుండెను. దేశసేవానక్తిభావము పొంగుచుండెను. అంత్యప్రార్థనకై స్టబ్సు మోకాట్లపై కూర్చుండి ఓ దైవమా!

[మూడవపేజీ మొదటికాలము చూడుడు]

జాబులు

మన శాసనసభను విశాలపరచుట అవసరమా?

మ. రా. గోలకొండ పత్రికాధిపతిగారికి,

అయ్యా,

మన శాసనసభను విశాలపరచుటకై ప్రభుత్వమువారు ఆలోచించుచున్నారని యొకవార్త ఇటీవల మద్రాసు పత్రికలలో చదివితిని. శాసనసభను స్థాపించు సంకల్పము ప్రభుత్వమువారికి కలిగి ౧౫ సంవత్సరముల కాలము దాటినది. అది ఎన్నిసారులో ఆలోచింపబడినది. తరువాత గడచినది. మ. రా. బ్రిటిషు రాజ్యాంగమున మార్పులు కలుగనున్నవి కనుక ఇచ్చటి శాసనసభలో వైశాల్యము అవసరమని గొప్ప అధికారులకు తోచినదేమో, కాని మన రాజ్యాంగ విధానమునుబట్టి చూచినచో అది అవసరమని తోచుచున్నది. శాసనసభను పెంపుచేసి, వ్యయములను హెచ్చుపరచుటయే జరుగును. కొందరికి గొప్ప యుద్యోగములు లభించునేమో కాని ఉపయోగము అంతగా కానరాదు.

సంగతియేమనగా, నాగరిక రాష్ట్రములలో ప్రజల హక్కులను స్థిరపరచుటకుగాని, దేశ క్షేమమునకై సంకుచిత పరచుటకుగాని, విశాల పరచుటకుగాని, జనుల వర్తనమును క్రమపరచుటకుగాని విధానములను నిర్ణయించుటయే శాసనసభల కలవు. అట్లే ౧౩౦౯ ఫసలినుండి అనగా సుమారు ౪౦ సంవత్సరములక్రింద మన నగరమునకూడ ఇట్టిసభ ఏర్పడినది. కాని ఈ ముఖ్యకార్యములు వేరువిధము గాకూడ జరుగుచున్నవి. నియమములు కావలసినప్పుడు అయాడిపార్టుమెంటు (సిరస్తా) ల అధికారులు తమయిష్టానుసారము నియమములు (ఖవాయిదు) తయారుచేసి జారీచేయుచున్నారు. తమ యిష్టానుసారము

(తరువాత పేజీ చూడవలెను)

గస్తీలు జారీచేయుట జరుగుచున్నది. దస్తూరులఅమలు అను పేరుతో ప్రభుత్వమువారు ఏదేని విషయములో వెట్టి క్రొత్త నియమములైనను చేయుటకు అటంకము కలుగుటలేదు కొన్ని సారులు శాసనసభలో నిరాకరింపబడిన యంశములను డిపార్టుమెంటుద్వారా బాబైహుకూమతులో ప్రవేశపెట్టినట్లు తెలియుచున్నది. ఈవిధముగా శాసనవిధివలన జరుగవలసిన పని బాబె హుకూమతువలనను జరుగుచునేయున్నది. ఇది కాక మ. ఘ. వ. ప్రభువుగారి ఫర్మానులు శాసనములకు అతీతములై యున్నవి. ఇది ఈరాష్ట్రము యొక్క రాజ్యాంగ విధానము కనుక శాసన నిర్మాణసభను విశాలపరచుటకంటె తీసివేయుట మంచిదని నాకు తోచుచున్నది.

ఈ వ్యవహారక్రమము చూడుడు: [౧] ౧౩౩౪ ఫసలీలో, ప్రభుత్వమువారి అజ్ఞను ముందుగా పొందనిది ఖాన్గీ పాఠశాలలు పెట్టగూడదనియు, పెట్టినచో పోలీసువారివలన ఎత్తివేయించబడునని యు నియమములు జారీచేయబడెను. ఈనియమములు విద్యాశాఖవారే జారీచేసిరి. [౨] ౧౩౩౯ ఫసలీలో మతసంబంధమైన ఊరేగింపుల విషయమున ప్రత్యేకమగు నియమములు జారీచేయబడెను. వీనివలన మత సంబంధమగు ప్రజా స్వాతంత్ర్యము సంకుచితమైనది. ఈనియమములు కూడ ప్రభుత్వమువారు నిర్మించి అమలుపరచిరి [౩] ౧౩౪౮ ఫసలీలో గస్తీనిషాన్ ౫౩, బహిరంగసభలవిషయమున జారీచేసిరి. దీని వలన గండినములు ముందుగానే తెల్పి పోలీసువారి అంగీకారము పొందనిది ఏబహిరంగసభయు సమావేశ పరుపగూడదని నిర్బంధములు ఏర్పడినది. [౪] మాల్గుజారీశాఖనుండి ప్రజల హక్కులకును, రైతుల హక్కులకును ప్రభుత్వము వారితో భూముల కౌలువిషయమున ప్రత్యేకముగా కరారులు చేసికొన్నవారివి హక్కులకును హద్దులు నిర్ణయించునట్టి గస్తీలుఎన్నియో జారీఅయి అమలులో నున్నవి [౫] రెండు సంవత్సరములక్రిందట రైతుల ఋణబాధా నివారణమునకై ఒక దస్తూరుల్ అమలు ఏజాడిక్రింద జారీఅయినది. దీనివలన ఇదివరకు శాసనసభవలన జారీచేయబడిన ఖానూనులలోని ఏర్పాటులకు విరుద్ధముగా క్రొత్తఏర్పాటులు ప్రభుత్వమువారు చేసిరి [౬] ఇటీవలనే భూముల మంచెఖలీ విషయములో క్రొత్త దస్తూరుల్ అమలు జారీఅయినట్లు పత్రికాముఖమున చదివితిమి. పై చెప్పిన రెండును మనరాష్ట్రములోని వర్తకుల హక్కులను నిర్బంధములకు లోబడజేయుచున్నవి. ఈ తుది దస్తూరుల్ అమలు విషయములో ఉస్మానాబాదు జిల్లా వర్తకులు మొరపెట్టుకొనుచున్నారని పత్రికలలో వచ్చినది. ఈ దస్తూరుల్ అమలు జరీదా (Govt. Gazette) లో కూడా ప్రకటించబడలేదని జరీదాల చూచినవారు చెప్పినారు ఇవి యుదాహరణ మాత్రములు. ఎన్నియో యింకను దొరకగలవు ఇవియన్నియు శాసనసభలో ప్రవేశపెట్టకయే నిర్మింపబడిన శాసనములు: ప్రజలహక్కులను విశాలపరచునవియో, సంకుచితపరచునవియో అయియున్నవి. ఈపద్ధతి ఇచ్చటి రాజ్యాంగ విధానమునకు విరుద్ధమైనదికూడ కాదు. విరుద్ధమని నేటివరకు ఆక్షేపించినవారు కానరారు.

ఇట్టిస్థితిలో శాసననిర్మాణ సభయే యవసరము లేదు. బ్రిటిషు ఇండియాలో ఉన్నది కనుక మనకును ఉండవలెనని అనుకొనినచో, ఉండవచ్చును కాని దీనిని యింకను విశాలపరచి ఆర్థికకష్టములుగల ఈదినములలో వ్యయభారము ఎక్కువచేయుట అంతబాగుగా కనుపడుటలేదు. ప్రభుత్వమువారు సర్వాధికారులు. వారుతలచిన తరువాత కాకపోదు. అయితే యనేమో. కాని దీని నుపయోగము అంతగా కానవచ్చుట లేదు. శాసనసభ యనునదొకటి యున్నచో శాసనవిషయములు దానియందే గాటకు తప్పక రావలయునని నిర్బంధ ముండవలయును. ఇట్టిగస్తీకూడ యొకటి పూర్వమున నుండినట్లు పరుగు టీవల ప్రకటించిన గోలకొండ సంవత్సరాది సంచికలోని రాజ్యాంగవిధాన వ్యాసమునందు చెప్పబడియున్నది కాని అగస్తీతరువాత స్పష్టముగా కాకపోయినను క్రియలోనైనను రద్దుఅయినట్లు తోచుచున్నది. కనుక నా యభిప్రాయమున ఇప్పుడుండుపద్ధతియే యుండినచో శాసనసభయే అనవసరము దానిని విశాలపరచుట అంతకంటె అనవసరము, గస్తీలద్వారా, దస్తూరుల్ అమల్లద్వారా ఈకార్యము చక్కగానే నెరవేరగలదు. మీయభిప్రాయమేమి?

ఒక న్యాయవాది

నా దేశబాంధవులకు రిపులగర్వమడంచు సర్వ శక్తియొసంగుము, ఎల్లప్పటికియొసంగుము" అని ప్రార్థించుచుండ పతితినయనంబులు నశ్రుధారా పూరితములయ్యె.

X

ప్రార్థన ముగిసెను. భటులుసమయ మాసన్నమైనదని హెచ్చరించిరి. కానిస్టబ్సు మృత్యువునెదిరిజూచుచునే యుండెను. వారిని వెంబడించి ఉరిదీయు ప్రదేశము జేరెను. అచటందరునువిభ్రాంతపడి జూచుచుండిరి. స్టబ్సుగద్దియపై దుమికెను స్వహస్తములతో మెడను ఉరిత్రాటితో నలంకరించుకొనియెను. "ఓపవిత్రమాతా! నా దేశరక్షణ నీభారము. నా మృతకళేబరముపైగప్ప నా దేశపు వస్త్రముమే" యనియనుచుండ ఉరిత్రాడుగుంజబడెను.

XI

ఇంకేమున్నది. స్టబ్సుఆత్మ ఈ లోకము విడిచినది. మృతకళేబరముమాత్రము త్రాటికి వ్రేలాడుచున్నది. అవసానకాలమందైన, నోటినుండి ...నా దేశపు వస్త్రము... మని వెడలినది.

XII

వ్రేలాడు స్టబ్సుకళేబరము ప్రక్కనుండి నెపోలియను పోవుచుండెను. అపుడతనివెంబడినున్న యధికారులు నెపోలియను కన్నీరుకార్చుట స్పష్టముగాజూచిరి.

XIII

నెపోలియన్ తుదకు స్టబ్సుకళేబరముపై గప్పుటకు జర్మనీదేశపుబట్టనే, యాతనిస్వదేశ వస్త్రమే వాడవలయునని, యుత్తరువుచేసెను.

ప్రాణరక్షణ గస్తీనిషాన్ ౫౩

గస్తీనిషాన్ ౫౩

అయ్యా,

ఈగస్తీని రద్దుచేయవలెనని అనేకులు తమసభలలోను సామాజికముల ద్వారా మ. ఘ. వ. ప్రభుత్వమునకు తెలియునట్లు పత్రికాముఖమున తెలుపుచున్నారు. కారణమేమన సంతోషముతో జరుపు ఉత్సవములు మొదలగు దైవకార్యములు, ధర్మప్రచారసభలు మొదలగుబహిరంగసభలు ఆజ్ఞలేనిదేజరుపుటకు ఈగస్తీ అటంకముకల్పించుచున్నది దీనివలన అప్పుడు జరుగవలసిన కార్యము లెంతవరకో జరుపవలసియున్నది. ఇట్టితరి సమయమునకు సరిగా స. తో సాంఘిక మిచ్చుటకు అటంకమగు యీ గస్తీని రద్దుచేయుటే న్యాయమని ఆలోచించిరికాని ప్రజలకిదియెంత సహాయకారియో మీరు ఆలోచింపవలెను. ఏమన ఇపుడు ధర్మాభిమానములు ప్రజలలో అధికముగా ప్రబలుచు వారివారి అభిప్రాయములు చిత్రవిచిత్రములుగా పరిణమించుచు, ప్రతివ్యక్తియు యేదోఒక సాత్వికోద్దేశ్యముతో తన కార్యము కొనసాగునట్లు చేయుటకై ప్రాణములను సహితము గోలుపోవుటకు జంకక సర్వసంగ పరిత్యాగులకలె కార్యసాధనకై సంసిద్ధమై యుండి, యెన్నియో ప్రాణధన నష్టకరములగు కార్యములు జరుపుచుండుట సర్వజన విదితము. ఇట్టి భయంకర జననష్టములగు కార్యముల కవకాశమొసంగి లాభకరములగు శుభములనిచ్చి ప్రజలకు సకలభివృద్ధికై పాటుబడునదీగస్తీయే కనుక ప్రజలలో సత్యమార్గము యేర్పడు వరకు పైగస్తీ వదలకుండుగాక.

బసవలింగం శెట్టి

మహామేధయాగము, బొమ్మారుసుపేట

కర్మప్రపంచాది వర్తమలను మానవులను సన్మార్గమున నాచరణీయమున విల్లంఘనీయము కవిత్వభావకలితమగు వర్తమాన ప్రపంచమున, వైదికాచారములన్నియు సంకీర్తములై నిరాదరణీయములయ్యె నంతయు జిజ్ఞాసువులకే రక్షితములై ప్రాణమాత్రావశిష్టములై నొప్పుచున్నవి. ఆకాలమాదినుండియు నగ్నిముఖావైద్దేవా అనున్యాయమున వైదికకర్మలు శాస్త్రోక్తముగా నగ్నిముఖమున నొనర్పు టాచారమై యున్నది. పురాణనిర్మాణకాలమున కర్మలుకామ్యములై అంత సుసంధింపబడినను, వేదకాలమున విస్మృతములుగా బరిగణింపబడినవి

ఇట్టివిస్మృతకర్మ బొమ్మారుసుపేట, రేబర్తి కగ్రహారపట్వారులగు శ్రీరామరాజా మొకటబండె రావుగారిచే నమూనమున గావింపబడినది. వీరైదాన్యగానము లతిధికాలము చేయుచు విరాడ్జన్మ జీవిక నలవరించుకొనుట కెను జ్ఞానమును మూడునాలు గేండ్లనుండి యు సాత్వికులై యున్నారు. ఆశమువిభాగమున వీరిని బ్రహ్మణులనుచెప్పును నేడు వీరొనర్చిన యాగమునకు మహామేధమని పేరు. ఇది ఆరణ్యకములనబడు యుపనిషద్విధానము జేయబడినది పలువురు పండితులు వీరి సత్కారముల బొందిరి అస్పృశ్యులకైతమన్న దానము గావింపబడినది ఇట్టి మంచి సత్కార్యము లాచరించుట కమూల్య తోడ్పాటొసగు వీరికిని, అట్లే నరసింహారావుగారికిని వీరికిని పరమేశ్వరుడు సన్మార్గమును లిచ్చుగాక

వెల్లంకి వెంకటరమణయ్య

టీచరు, భార్గవన్యాలు (సికింద్రాబాదు)

రామారాయుని ఆలయములు

తొల్లిటి అపూర్వశిల్పకల్పనములు చాలవరకు నాస్త్రీచిహ్నములలో నివి ప్రకాశమానములు ఈగోరాలకొండనుండు గోల్కొండను ఉత్తరభాగమున సుమారు మూడుఫర్లాంగుల దూరమున నున్నవి. ఇది రామారాయుని గుడ్లని స్థానికచరిత్రలం దుదహరింపబడుచున్నది

ఆలయము భాగమంతియు ధిక్ప్రదేశము. ఇట్టి పవిత్రదేశముపైననే నియాలయములు నిర్మింపబడినవి ఇందలి కళలు సామాన్యముగానుండును. ఆలయములు, శివాలయములు

ప్రాకృతి గట్టిబడియున్న యీ రెండు ఆలయము లంత పెద్దవి కావు ఇందొక యాలయము మాత్రము సాధారణమైన శిల్పముతో నలరారుచున్నది. ఆలయ ప్రవేశద్వారము మాత్రము చక్కని శిల్పముతో నలరారుచు నాటి ఐశ్వర్యమును, ఆమోఘ విజ్ఞానమును, ప్రతిభా విశేషమును, దైవభక్తిని, చాటుచున్నది. ముందొక గొప్ప జయస్తంభమున్నది. దీనిచుట్టు దాదాపు యెనిమిది గజములు దీనిపై శాసనమైనలు వ్రాయబడలేదు ఆలయమునకు కొంతదూరములో హనుమంతుని విగ్రహము కలదు. అట్టివిగ్రహమును సంరక్షించుటకై, ప్రాకారరూపమున గోడకట్టి పైన కప్పుకూడ వేసియున్నారు. ఇట్టిగోడకై వాడబడిన శిలలను పరీక్షింప, ఇది నూతనముగ గట్టబడెనని స్పష్టపడుచున్నది.

ఆలయమునకు కొంత తూర్పున మాధవరెడ్డి కుంటయను స్మృతి ఇదియును అతిప్రాచీనమైన కుంటయని, అటుజక్కించిన శాసన శకలములవలనగోచరించినది. కాని యీకుంటను నిర్మించిన మహానుభావుడగు మాధవరెడ్డి చరిత్రాంశము లింతవరకు లభింపలేదు. ఇతడు కుంటకట్టకువేసిన శిలలోని శాసనశకలముల ననుసరించి మాధవరెడ్డి రెండవ కాకతీయ ప్రోలరాజునకు సమకాలికుడనియు, రెండవ కాకతి ప్రోలరాజు కాలములో నొక సామంతుడై యుండవలయునని యూహింపనగును. ఈ కుంటకట్టకు వేసిన శిలలలో వేరొక శాసనము గనిపెట్టబడినది. ఇయ్యది రెండవ కాకతీయప్రోలరాజు జనకుడగు రెండవ కాకతి బేతరాజు కాలము నాటిది. శాసనప్రతులు తీసినకాని వివరములు తెలుపవు. మాధవరెడ్డి కుంటకూడ పదునైదవ శతాబ్దము నాటిదగుట పైచెప్పబడిన యీ ఆలయములకు సంబంధించి యుండెనని తోచుచున్నది

ఇక కొంత ఆలయముల నిర్మించిన మహాశయుడగు రామరాయుని గూర్చి విచారింతము. ఆలయము పదునైదవ శతాబ్దము నాటిదై యుండవలయును. రామరాయుడు తెలుగువీడ్డి అతనిపేరే కనబడుచున్నది. కాని యిట్టి వెలమవీరుని చారిత్రిక విషయములు తెలియుటకట్టి శాసనాధారములు కానవచ్చుటలేదు. ఓరుగల్లు ఏకశిలయిచ్చిన కాకతీయ సామ్రాజ్య పతనానంతరమున, రామరాయుడు మిగిలినఆంధ్ర రాజ్య ధురంధరులలో నొకడుగ భావింపబడి, స్వామిభక్త పరాయణుడై, వీరచూడామణియై, ప్రభువులవలని తమతమ స్వాతంత్ర్యమును జాటిన పరాక్రమశాలురలో నగ్రగణ్యుడైన శైవమతాభిమానియై వెలసిన ఆంధ్రవీరుడని తోచకమానదు. ఇట్టి ఆంధ్రవ్యక్తినిగూర్చి వింతమాత్రము వ్రాయుటకు స్థానిక చరిత్రములలో రామరాయుడను పేరు మిగిలిపోయినది. ఆలయము చెంతనుండు కుంటను, అందులభించుచున్న శాసనములను, విగ్రహములను, శిథిలరూపమునదున్న లింగములను, పరీక్షింప, పూర్వమీప్రదేశము శైవులకొక గొప్ప స్థానమై యుండెనని గోచరించును.

పైచెప్పినటుల కాకతీయ సామ్రాజ్య విచ్ఛిన్నానంతరము, పదునైదవ శతాబ్దారంభమునుండి క్రీ. శ. 1800 వరకు ఆలయములు వైభవోత్సవములతో నలరారి, అనంతరము పోషించు మహాశయుడు కరవౌటచే పూజలు మొదలగునవి ఆగిపోయి యుండవలయును. నేటి ఆలయమును హన్మకొండ స్థానిక హరిజనులు తమ యాధీనములోనికి దెచ్చుకొని తమ మతాభిమానమునకు, విశ్వాసముల కనువుగ, యీయాలయమును కేంద్రస్థానముగ చేసికొని సర్వవిధముల నలంకరించి పూజలు భోగములు ప్రారంభించి పునరుద్ధరణము చేసి ఆలయములలో మరల నొక నూతనశోభను గల్పించినందులకు వీరి యుద్యమ మెంతయు గొనియాడదగియున్నది.

కొండపాక కనకయ్య
[ఆంధ్ర పరిశోధక మండలి]

భక్త రామదాసు

(తెనుగుటాకీ)

ఇటీవల ప్రిన్సు సినిమాహాలునందు భక్త రామదాసు అను తెనుగుటాకీ ప్రదర్శింపబడెను ఇయ్యది ఈస్టుయిండియా ఫిలుము కంపెనీ వారిచే తయ్యారు చేయబడినది.

ఇందు అరణి సత్యనారాయణగారు రామదాసు పాత్రమును ధరించుటకు సాహసించిరి తమకుండాను నటకుండనిపించుకున్నారు. ఫిలుములన్నియు భద్రాద్రి కల్యాణ మహోత్సవముల కరుణమున దీయబడుటచే కొంతవరకు గౌరవము దక్కినది లోపాలోపముల నెన్నిటిని తదితర నటకులు చక్కబెట్టుకున్నారు సత్యనారాయణగారి సంగీత సామర్థ్యము "భద్రాద్రి రఘురామా" అను మొదటి పద్యమునకే వెల్లడి యగుచున్నది. నాటకారంభమునుండి రామదాసు కారాగారవాసుడగు వరకు కథయంతయు కబీరుచేతనే నడుపబడును, రామదాసు తన నటనా చాతుర్యము నెప్పుడు చూపెదరా అని ప్రేక్షకులు నిరీక్షించుటకు మొదలిడుదురు. కాని చివరకు కొండంత ఆశలన్నియు నిరాశలైతివి ప్రధాన ఆంత శ్రీనాథుడు వ్రాసిన పీఠి నాటకకవిత దిగుతుంది. వీరి వ్యామమధుర గానము, అఖండ సంగీత సామర్థ్యముకూడ బయలు పడుతుంది. రామరామ అని పాపము కారాగార కాలక్షేపమెట్లో చేస్తూ సంగీతము కోయుచున్నాము. అభినయము అంతకు కోచనీయము టాకీ కనుక చెల్లిపోయింది కార్యము గట్టెక్కింది. నాటక మేనాటి యెటువంటిదినముల కారాగృహము పదునాల్గుదినముల కారాగృహ మయ్యెడిది. చివరకు పర్యవసాన మేమయ్యెడిదో తోచదు. పరమ భక్తాగ్రేసరుడగు రామదాసుపాత్రమును ధరించి సంగీత సామర్థ్యమును గనబరపలేరైరో; అభినయముల జాటలేరైరో తోచదు. కాని ఇంతహీనమైన లోపము జూచుటకు అవకాశము లభించినది కాదు

అనంతరము కబీరుపాత్రమును జి. రామకృష్ణయ్యగారు ధరించిరి, వీరు తమపాత్రమును మిక్కిలి జాగరూకతతో నాడి ప్రేక్షకుల నాకర్షించిరి. టాకీలోనుండు లోపాలోపముల నన్నిటిని దిద్దిరి వీరిగానము కబీరు సర్వసంగ పరిత్యాగముభక్తి పరాయణతను జాటుచుండెను. వీరి ప్రారంభము, గీత సామర్థ్యము నాటి నాటకరంగమును పౌరులకు బోధించెను.

తానీషాపాత్రమును ధరించిన వెల్లూరి నాగరాజరావుగారు కూడ మిక్కిలి నటనా చాతుర్యముతో నటించి చూపరులను అత్యంతాశ్చర్య సాగరమున ముంచివేసెను.

ధర్మకర్త శ్రీనివాసరావు కూడ నాడు హిందూమహమ్మదీయులలో నుండు పరస్పర ద్వేషాద్వేషములను చక్కగ నటించిరి. అబుల్ హసన్ తానీషాగారి దర్బారులోని విలాసచర్యలను గనబరచిన వెంకటసుబ్బయ్యగారు, టాకీ కన్నెదెచ్చిన ముకాదువేగం ప్రశంసనీయములు. కాని తెనుగుటాకీలు అయినను అందు దేశము నుద్ధరించుటకు నటకులు బయలుదేరుచున్నారు. ఒకవైపు టాకీకి గావలసిన ప్రధమశక్తి సంగీతము అనుచున్నారు. టాకీకి కావలసినది సంగీతమేకాదు, అభినయములు. టాకీలోని నటకులు అసాధారణ సామర్థ్యముగలవారై యుండవలయును. నీలన ప్రపంచ మంతరించువరకు టాకీ అంతరింపదు.

కొండపాక కనకయ్య

జిల్లాల వార్తలు

సహకారసంఘ మహాసభ, మంథెన

ఆమోదింపబడిన తీర్మానములు

మంథెనలో మొన్న మొన్న జరిగిన వరంగల్లు నూతన సహకారసంఘ మహాసభలో క్రింది తీర్మానములు ఆమోదింపబడినవి.

"సహకార సంఘములో సభ్యులుగా నుండువారిపేర భూమిగూర్చి వివరణ తయారుచేయుపని యిప్పుడు పటేలు పట్వారీల చేతులలో గలదు. వీరికి సహకారోద్యమ సూత్రములు తెలియవు అందువలన వారు తయారుచేయు వివేదికలు సరిగానుండవు. కాబట్టి భూమ్యాదాయ శాఖవారు, పటేలుపట్వారీలను సహకార సూత్రములను నేర్చుకొనవలెనని హెచ్చరించుటయును సహకార సంబంధమైన జ్ఞానమును పటేలుపట్వారీల పరీక్షలలో నిర్బంధభాగముగా చేయవలెనట్లును ఈమహాసభవారు ప్రార్థించుచున్నారు.

ప్రతిపాదకుడు లాలాజగత్ కిశోర్, (కార్యదర్శి, సెంట్రల్ బ్యాంకు, జగత్యాల)గారు. బలపరచినవారు మహమ్మదు మీర్ నూర్ సాహెబ్, వకీల్ గారు.

"ఇప్పుడు సెంట్రల్ బ్యాంకు డొమినియను బ్యాంకు నుండి నూటికి సంవత్సరమునకు ౫ రూపాయల వడ్డీచొప్పున అప్పుతీసికొని ఆమొత్తమునే తనకు చేర్పబడియున్న సహకార సంఘములకు నూటికి సంవత్సరమునకు రూ ౯-౮-౦ ల వడ్డీ యిచ్చుచున్నది. ఈసంఘములు ఆవిధముగా తెచ్చిన అప్పు మొత్తమును సభ్యులకు నూటికిసంవత్సరమునకు రూ౧౦-౧౨-౦ ల వడ్డీకియిచ్చుచున్నది. ప్రస్తుతపు ఆర్థిక పరిస్థితిలో ఈ వడ్డీ చాలా ఎక్కువ. డొమినియను బ్యాంకులో ధనము ఉంచువారికి నూటికి సంవత్సరమునకు రూకల్లు మొదలుకొని రూ॥ ౪ వరకు మాత్రమే వడ్డీ ఇయ్యబడుచున్నప్పుడు—డొమినియను బ్యాంకు తానిచ్చు అప్పులకు నూటికి సంవత్సరమునకు రూకల్లు మొదలుకొని రూ॥లవరకు మాత్రమే వడ్డీ ఇయ్యబడుచున్నప్పుడు—డొమినియను బ్యాంకు తానిచ్చుఅప్పులకు నూటికి సంవత్సరమునకు రూ॥ల వడ్డీకి ఇయ్యవచ్చును. సెంట్రల్ బ్యాంకు నూటికి సంవత్సరమునకు రూ౩లవడ్డీపై ఇయ్యవచ్చును; ఇప్పటి ఆర్థికపరిస్థితిని గమనించి ఈ వడ్డీరేట్లు ఆమోదించవలెను.

"సహకార బ్యాంకులు కట్టుఇండ్లు ప్రజల క్షేమముకొరకే కాబట్టి వాటిపై ఇకమీదట మునిసిపలుపన్ను లేకుండచేయవలెయును. కాబట్టి భూమ్యాదాయశాఖవారు ఆవిధముగా ఉత్తరువు చేయవలసినది."

ప్రతిపాదకుడు వెంకటరామారావు, సెంట్రల్ బ్యాంకు, ఖమ్మం). బలపరచినవారు హుసేన్ నూర్, [కరీంనగర్],

"సామాన్యముగా పెద్దవారికందరికిని. ముఖ్యముగా సహకారసంఘ సభ్యులకును సహకార విషయములను బోధన చేయుటకై రాత్రిపాఠశాలల చదువుచెప్పుటకు ఏర్పాట్లు చేయవలసినదని ఈమహాసభవారు కోరుచున్నారు. ఈవిషయమున ఆసుఖర్చును కొంతవరకు సెంట్రల్ బ్యాంకును, కొంతవరకు లోకల్ ఫండును భరించవలెను."

ప్రతిపాదకుడు రషీదుద్దీన్ సాహెబ్" [సెంట్రల్ బ్యాంకు] గారు. బలపరచినవారు మహమ్మద్ హుసేన్ నూర్, [కరీంనగర్] గారు.

"భూమిని తెలచేయు విషయమునకుసంబంధించిన ఉత్తరువులలో కొన్ని మార్పులను చేయవలసియున్నది. పల్లెలలో పరిస్థితులను గమనించి, క్రొత్తగా ప్రారంభింపబడిన సంఘములు సభ్యుల భూమియొక్క విలువలో మూడవవంతువరకు మాత్రమే అప్పుల నొసగవలెననుటచే సహకార సంఘములను ప్రారంభించుటయే కష్టమైనది. కాబట్టి ఈమహాసభవారు మూడవవంతుకు బదులు, సగమువరకు లెక్కకు తీసికొనవచ్చును."

ప్రతిపాదకుడు రామకృష్ణారావు. [సెంట్రలుబ్యాంకు, ఖమ్మం] గారు, బలపరచినవారు మహమ్మదీన్ హుసేన్ నూర్ (కరీంనగరం) గారు.

"సహకారసంఘములు స్టాంపుపన్నును రిజిస్ట్రేషను ఫీజును చెల్లింపవలసిన పనిలేదు. అయినను కోర్టువారు కోర్టుఫీజును వసూలుచేయుచున్నారు. కాబట్టి ఈమహాసభవారు ప్రజలలాభముకొఱకైన సహకార సంఘములు కోర్టుఫీజును చెల్లించవలసిన అవసరము లేకుండ చేయబడవలయునని కోరుచున్నారు,.

ప్రతిపాదకుడు మొయినుద్దీన్, వకీల్ / సెంట్రలు బ్యాంకు, వరంగల్లు) గారు. బలపరచినవారు జుల్ఫికార్ హుసేన్ గారు.

„ఒక సహకార సంఘమును రద్దుచేసినచో దాని రిజర్వ్ ధనమును హైద్రాబాదు సెంట్రలుబ్యాంకుకు మార్చుటకు బదులుగా ఏసెంట్రలు బ్యాంకుతో అసంఘము చేర్చబడియున్నదో ఆసెంట్రలుబ్యాంకుకు డిపాజిటుమొత్తమునకలె మార్చవలెను „

ప్రతిపాదకుడు యం రామకృష్ణారావు (సెంట్రలు బ్యాంకు, ఖమ్మం) గారు. బలపరచినవారు సీతారామరావు రావు, సెంట్రల్ బ్యాంకు.

„తెలంగాణా జిల్లాలలో స్త్రీలకు సహకార విషయములనుగూర్చి ప్రబోధముచేయుటకై ఒక స్త్రీప్రచారకురాలిని ఏర్పాటుచేయవలసినదని ఈ మహాసభవారు కేంద్రబోర్డు ద్వారా సిఫారసు చేయుచున్నారు„

ప్రతిపాదకుడు మహమ్మదీహుసేన్ నూరేగారు బలపరచినవారు అబ్దుల్ వాహీ మొహిన,

యీ రాష్ట్రములో ఇతరజిల్లాలలో ఏర్పాటుచేసిన విధముగనే గ్రామముల ఉద్ధరణకై ఏర్పాటు చేయవలసినదని ఈ మహాసభవారు సెంట్రల్ బ్యాంకును కోరుచున్నారు

ప్రతిపాదకుడు సీతారామరావుగారు బలపరచినవారు మొయినుద్దీన్ గారు

మరియొకతీర్మానము సీతారామరావుగారిచే ప్రతిపాదింపబడి, జాఫర్ హుసేనుగారిచే బలపరుపబడెను ఇప్పుడు గ్రామస్థులకు క్రొత్తలాభకరములగు వ్యవసాయపద్ధతులు తెలియవు కాబట్టి గ్రామములలోనుండు వ్యవసాయకుల లాభముకొరకై వ్యవసాయశాస్త్రజ్ఞానముంప్రవీణులొకనిఏర్పాటు చేయవలెనని ఈతీర్మానము కోరుచున్నది.

ఇంకొక తీర్మానము భూములను సభ్యులువారిపేరిటగాని ఇతరులపేరిటగాని మార్చునపుడు సహకారసంఘముల ఇనస్పెక్టర్లు భూమిగలవాడు సంఘమునకేమైనను బాకీయున్నాడో లేదో విచారించి బాకీయున్నచో దానివసూలుకై భూమ్యాదాయ శాఖవారిద్వారా చర్యగైకొనవలెనని యు సభ్యుల బాకీవసూలుకై పరిష్కారములు సరిగా కాలములో అమలుపరుచకుండుటచే సంఘమునందలి ఇతరసభ్యులకు గొప్పనష్టము కలుగుచున్నది కాబట్టి భూమ్యాదాయశాఖవారు సంవత్సరమునకొకసారైన పరిష్కారములు పరిపూర్ణము లగునట్లు చూడవలెనని యు కోరుచున్నది, ఈతీర్మానమును జాఫర్ హుసేన్ సాహెబు (కరీంనగరం)గారు ప్రతిపాదింపగా జగిత్యాల సెంట్రలుబ్యాంకు కార్యదర్శిగారు బలపరిచిరి

—

కొండపాక వార్తలు

—

(స్వకీయవిలేఖరి)

కొండపాక, ౨౫-౭-౪౬ —

హెడ్మాస్టరుతబాదిలా

—

ఇచ్చటి ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టరు అగు మౌల్వీ షేక్ మహమ్మదు ఉజ్జలగారు [కొండపాక] సీ న్యారటీవి బట్టి నిర్ణయింపబడిరనియు మౌల్వీగారికి బదులుగ మిస్టర్ బి వెంకటస్వామిగారు (కులచరం పోస్టు మొకాం శిద్దిపేట) రాగలరని ఇచ్చటి గ్రామస్తులవలన తేటపడియున్నది

—

తాలూకు దారిగారి జమాబందిదౌర

—

౬ మర్మున ౭॥ అవ్వల్ తాలుకుదారుగారు దౌరాపై విచ్చేసి కొన్ని గ్రామములను [illegible] జమాబంది తాలూకు నిర్దేశిత చేయుచున్నారు. వీరు గొప్ప వివృపరులు [illegible] పేదసాదలయందు నిండా కరుణగిలవారలనియు, జమాబంది బహుకొందరగ నెరవేర్చుచున్నారని తెలియుచున్నది

స్థానిక వార్తలు

జాగ్గిరిరి సంస్థానము

—

జాగీర్దారుగారి కీయవలసినదని విన్నపము

—

దివానబహాదర్ యస్ అరావముదయ్యంగారు, బి. ఏ. బి ఎల్; యం. బి. ఇ గారు జాగ్గిరిరి సంస్థానమును దాని జాగీర్దారుగారి కీయవలసినదని మ. ఘ.వ నిజాం ప్రభుత్వమువారికి విన్నపమును పంపుకొనినట్లు తెలియుచున్నది అసంస్థానము ౧౨ పండ్లక్రిందట ప్రభుత్వమువారి స్వాధీనము చేసికొనబడి యుండెను విన్నపము ఎట్లు పరిష్కారమగునో యని భూమ్యాదాయ శాఖా మంత్రివర్యునినుండి జవాబుకై ఎదురుచూచుచున్నాము. —బులెటిన్

—

మునల్మాను కానిస్టేబిలుకు హిందూ సంస్కారము

—

హైద్రాబాదు ఆర్యసమాజమువారిచే శుద్ధి

—

ఇప్పుడు సుల్తాన్ బజారులో దేవదీక భాగులో హైద్రాబాదు ఆర్యసమాజమువారి వార్షికోత్సవము జరుగుచున్నది, గతశుక్రవారము ప్రారంభమైయుండెను ఆదివారమునాడు మునల్మాను పోలీసు జవాను ఒకడు ఆర్యసమాజముచే శుద్ధినొంది హిందూమత స్వీకారమొనర్చెనని ఒకవిలేఖరి బులెటిను పత్రికకు వ్రాసినాడు. ఈకానిస్టేబిలు బోయినపల్లి పోలీసుస్టేషనుకు చెందినవాడు కంటోన్మెంటుపోలీసు ఉద్యోగము. అనేకుల స్త్రీ పురుషుల సమక్షమున హవనము, శుద్ధి జరిగెను. స్వామి శంకరానందజీగారు ఉపన్యాసము జేసిరి. అసలు ఆకానిస్టేబిలు ౧౦ యేండ్లక్రిందట హిందువే. ఇపుడు తిరిగి తన పాతహిందుపేరును స్వీకరించెను. ఇతడు ఉంచుకొన్న హరిజన స్త్రీ బాగమ్మకు ప్రాయశ్చిత్తమును అదేసమయమున జరిగెను త్వరలోనే యిరువురికిని ఆర్యసమాజీయుల పద్ధతి ననుసరించి వివాహము జరుగగలదని బులెటిను పత్రిక కొకవిలేఖరి వ్రాయుచున్నాను

—

వృద్ధబ్రాహ్మణుడు బావిలోపడి మరణించుట

—

గౌలిగూడలో బాలాజీ దేవాలయ వద్ద గలయుంటి బావిలో గుండాచారియను ౬౦ యేండ్ల వయస్సుగల వృద్ధబ్రాహ్మణుడు గతశనివారము నాడు పడి మరణించెను విచారించగా ఆయన కడుపునొప్పిచే బాధపడుచు దానికోర్వజాలక ప్రాణము పోగొట్టుకొన యత్నించి ఆట్లు బావిలోపడెనని తెలియుచున్నది మరునాడు [illegible] బావిలో తేలియాడుచుండగా కనుగొనబడెను ఆయనకు ఆసమీపములో ఎవరును బంధువులు లేనందువలన స్నేహితులే [illegible] [illegible] అంత్యక్రియలను జరిపిరి

—

ఉద్యోగి విషయములు

—

మౌల్వీ గులాంముస్తఫా సా॥ [illegible] మొహతమిం జిల్లా గారికి సదరు మహాసదీవారి సదాఖతుపై నిజాముత కరోడ్గిరి వారు ఒకనెలరోజులు పూర్తి జీతముతో సెలవు [illegible] రసుచేయుగా జనాబు [illegible] సర్ [illegible] అజంబహాదర్ గారు మంజూరి చేసిరి ఆదే స్థానమున మౌల్వీ సయ్యదయూసఫుద్దీన్ సా॥ నవిర్లెన్ మదదుగారు మొహతమిం మహసూలుఖానా లింగ్సుగూరుగారు తాత్కాలికముగా నియమింపబడిరి సెలవురోజులు కొద్దిగానుండుటచే లింగ్సుగూరుమదదుగారు మొహతమిం స్థానమునకు [illegible] ఏర్పాటు చేయబడలేదు మౌల్వీ సయ్యదు అహమదుహుసేన్ సా॥ మదదుగారు మొహతమిం మహసూల్ ఖానా [illegible] గారికి సెలవకీ హిమ్మతిరోజులు [illegible] మంచి [illegible] వరకు సెలవును [illegible] సదాఖతుపై నాజంసా॥ కరోడ్గిరి వారు [illegible] మంజూరుచేయనైనది, మరియును అదేస్థానమున [illegible] పనిచేసియుండినటువంటి మౌల్వీ షమ్మాలిసా॥ [illegible] ఏర్పాటు చేయబడిరి అలీజనాబు మహారాజా సర్ [illegible] బహద్దరుగారు నిజామతుకరోడ్గిరివారుసదరుమహాసదీ సదాఖతు ప్రకారము సెలవుకొరకగా లెఫ్టినెంటు మీరుకరీముల్లాఖాన్ సా॥ మొహతెమీం మహసూల్ ఖానా వరంగల్ గారికి [illegible] జాంకోరకై యీదినమ సదహరించినప్రకారం మంజూరు చేసి యున్నారు

సెలవుపొందిన మొహతెమీం వరంగలుగారికి బదులుగా వరంగల్ కు మిస్టరు ఆర్ యం రిపోర్టరు మదదుగారు మొహతెమీం మహసూల్ ఖానా మధిరగారిని, మదదుగారు మొహతెమీం మహసూల్ ఖానా, మధిరకు మౌల్వీ [illegible] సా॥ అమీన్ కరోడ్గిరిగారిని వారిస్థానమున మౌల్వీ [illegible] మహ అహమదు మొహియుద్దీన్ సా॥ వృషేద్యాముగారిని హైద్రాబాదు ప్రెనుసర్వెసుపని వెయుటకుగాను మంజూరిచేయున్నారు

—

మౌల్వీ మీరువాహెదంతలీఖాన్ సా॥ నాజం అవ్వల్ ఫౌజ్దారీ బల్దాగారికి ౧౨ రోజుల సెలవు [illegible] మంజూరుచేయనైనది

మౌల్వీ మీరు ముస్తఫాఅలి సా॥ నాజం మవ్వంఫౌజ్దారి బల్దాగారు నాజం అవ్వల్ ఫౌజ్దారీగా పనిచేయుచున్నారు

మౌల్వీ అబ్దుల్ మహీముఖాన్ సా॥ నాజం సువ్వ ఫౌజ్దారిబల్దా నాజం మవ్వంఫౌజ్దారిగా పనిచేయుచున్నారు

మౌల్వీ మిర్జా మహమ్మదు [illegible] బేగు [illegible] దాలతుల్ అల్యగారు నాజంసువ్వం ఫౌజ్దారిగా [illegible] చున్నారు

నవ్వాబు సర్ ఆక్బరు హైదరి నవాబు [illegible] జాజంగు బహదరుగారు బొంబాయి వెళ్లుదురని [illegible] న్నది

—

రోడ్డును బాగుజేయుట

—

ఆసల్ గంజ్ రోడ్డునుంచి మూసానది ఒడ్డుగా రెసిడెన్సీకి వెళ్లురోడ్డును సిమెంటుతో బాగుచెయగలరని తెలియుచున్నది మరియు కొలత వర్షాకాలమూపై ఉయినవి దీనికి తగులుబడిఖర్చు ౧౧ వేలు అని అంచనా వేయబడినది, మూడు మాసములలో పనిపూర్తి కావలయు ననియు అనుచున్నారు

—

అర్ధిబెహాస్త్రు, ౧౭౪౪ లో ప్లేగు

—

హైద్రాబాదులో ప్లేగు ౭ మందికి [illegible] తగిలెను ౬ మంది మరణించిరి ౧౨ మంది నగరము వెలుపలినుండి ప్లేగుతగిలి వచ్చి వారిలో ౬గురు మరణించిరి మిలిటరి ప్రదేశములో ముగ్గురికి ప్లేగుతగిలెను అందులో ఒకరు చచ్చిరి నరిహద్దు గ్రామములలో ముగ్గురికి తగిలెను ముగ్గురు చచ్చిరి హైద్రాబాదు నగరపు మునిసిపలు సరిహద్దులలోను సరిహద్దు [illegible] లలోను [illegible] పడెనిగాని మిగిలిన ప్రాంతమంతటా [illegible]

[illegible] పరీక్షచేయగా ౩౦ [illegible] ప్లేగు తగిలినవని తెలిసెను [illegible] పరీక్షించగా ౩౦ మాత్రము ప్లేగుతగిలినవని తెలిసెను [illegible] [illegible] [illegible] వేయబడె [illegible] [illegible] [illegible] మందికి [illegible] వేయబడెను

[illegible] ౧౪ యిండ్లు [illegible] కలిగి [illegible] వేయబడెను ౧౭౪ యిండ్లు [illegible] సంజీవము [illegible] [illegible] టీకాలువేయబడెను

[illegible] ప్లేగు [illegible] [illegible] ౧౧౭౦ మందికి ప్లేగుతగిలెను ౧౪౯౮ మంది మరణించిరి జిల్లాలలో వేయబడిన టీకాలసంఖ్య [illegible]

—

రూ ౧౦౦౦౦ మాట అసత్యము

"...రూ బహుమాన ౧౯౪౯ ... తేదీ ... పత్రికలో మరల ఆ పదివేల రూపాయలు" అను శీర్షికక్రింద ప్రకటింపబడినవార్త అసత్యము, నిరాధారము, నిజాంకాలేజి ప్రిన్సిపాలగు లక్ష్మయ్యగారికి రూ ౧౦౦౦౦ ల నిచ్చి ఇంగ్లీషు వాచకములను రచియింప జేయుటకైనను ఆలోచనయే విద్యాశాఖవారికి లేదు. హోండిపార్టుమెంటువారికైనను ఇట్టి సూచన చేయబడి యుండలేదు" అని ప్రభుత్వప్రకటన తెల్పుచున్నారు.

అర్ధిబెహస్తులో మలేరియా

అర్ధిబెహస్తు ౧౯౪౯ లో హైదరాబాదు నగరమున వివిధ చికిత్సాలయములలోను ఔషధశాలలలోను మొత్తము ౧౪౬౫౪ మందికి మలేరియాకై చికిత్స చేయబడినది గత ఆరు సంవత్సరములలోను ఇంత తక్కువ సంఖ్య యెన్నడును సంభవింపలేదు, ప్రజలు అనుకూలించుచో మలేరియాను మరికొంత తగ్గించవచ్చును మలేరియా తగ్గుటకు ముఖ్యకారణము నగరములో బావులను చెడకుండ కాపాడుటయే బీబీ అలావా ఇబ్రహీంబాగ్, ... అనుముల..., మహబూబ్‌బండా, చౌక అస్పర్ — ఈ ప్రదేశములలో ౧౯౦౭ యిండ్లలోకి మలేరియా అధికారులను రానీయకుండుట శోచనీయము.

విశేషవర్షములో ౪౭ యింటిబావులు పూడ్చివేయబడెను. నీటిసౌకర్యమునకుగాను ౪ క్రొత్త నల్లాగొట్టము లేర్పాటు చేయబడినవి. నగరములో ప్రతివారము బావులును, తొట్లును, మడుగులును, మురుగుకాల్వలును పలుమారులు ప్యారిస్ గ్రీను పొడితోను చమురుతోను శుద్ధిచేయబడినవి

మలేరియా బీజములను నాశనము చేయు చేపలను నిర్ధారణ చేయుటకై పరిశోధనలు జరుగుచుండెను.

ప్రాచ్యదేశములలో మహమ్మదీయ మతము

హైదరాబాదులో డా॥ పిల్‌డ్రేక్ గారి రేడియో యుపన్యాసము

హైదరాబాదు, ౯ ౯:—

హైదరాబాదులో డా॥ ఖాలిదుషెల్ డ్రేకుగారి ప్రాచ్య దేశములయందు మహమ్మదీయ మత వ్యాప్తినిగూర్చి యుపన్యసించిరి ఈయుపన్యాసము దూరశ్రవణ యంత్రములద్వారా పలుప్రదేశములకు వినిపించబడెను. ఇటీవల డాక్టరుగారు చీనా, జపాను మున్నగుదేశములకు పోయి యచ్చటిస్థితిగతులను గూర్చి తెలిసికొని యుండిరి. చీనాలో ౫ కోట్ల మహమ్మదీయులు కలరనియు: ప్రతిముఖ్య నగరమునందును మసీదులు కలవనియు ఆయన చెప్పెను. చీనా యందంతట అంగ్లము మాట్లాడబడుచున్నది. చీనాలో బందిపోటు దొంగలు విస్తారము. దేశములో అనేక ప్రభుత్వములు కలవు. దేశము అరాజక స్థితిలోనున్నదని ఆయన చెప్పెను.

జపానువిషయమై చెప్పుచు ఆదేశమున భారతీయులు తన్ను హృదయపూర్వకముగా స్వాగతించిరనియు డాక్టరుగారు చెప్పిరి. జపాను చాల అభివృద్ధిగాంచిన దేశము. తన కర్తవ్యాపారములున్న దశగల్గి ప్రభుత్వముచే అభివృద్ధి చేయుచుండెను. అచ్చటగూడ ఆంగ్లభాషవ్యాపించెను.

తామువెళ్ళి ఉపన్యసించిన అన్నిస్థలములలోను మహమ్మదీయస్త్రీలు హెచ్చుగా పాల్గొనుట సంతోషప్రదమని డాక్టరుగారు చెప్పిరి. జావా, చీనా, జపాను, బోర్నియో ఫిలిప్పైన్ దీవులు, సయామ్, దేశములలో మహమ్మదీయ స్త్రీలు సభలలో హెచ్చుగా పాల్గొనిరి.

కరపత్రముల ద్వారా మహమ్మదీయ మతమును వ్యాపింప చేయవలసిన యావశ్యకతను డాక్టరుగారు స్పష్టపరచిరి ప్రాచ్యదేశములలో విశేషముగా మహమ్మదీయులుండుట వలనను, వారిని బలవంతముగా నెవ్వరును అన్యమతమునందు చేర్చుకపోవుటవలనను, కత్తిచూపి మహమ్మదీయులు తమ మతమును వ్యాపింపజేసిరను మాట అబద్ధమనియు చెప్పిరి.

[ఆ. ప్రె]

మున్ననూరు ప్రయాణము

మున్ననూరు, మహబూబునగర జిల్లాలోని అమ్రాబాదు తాలూకాలోని యొకగిరిజన గ్రామము. పూర్వము నూరుగురు మన్నెదొరల కాపాసస్థానమై యుండుటచేతనే కాబోలు మన్నెనూరని ప్రసిద్ధికెక్కినది. ప్రస్తుతమది మున్ననూరనియు, మున్ననూరనియు వ్యవహరింపబడుచున్నది. అరేబియా సముద్రమట్టమునకు ౧౭౦౦ గజముల యున్నత ప్రదేశమున హైదరాబాదు పట్టణము కలదుగదా. ఈగ్రామము హైదరాబాదునకంటెను తత్పరిసర ప్రాంతముల కంటెను ౭౫౦ గజములయెత్తున యున్నది. ఈగ్రామము శ్రీశైల పర్వత పశ్చిమ దిగ్భాగంబున గలదు. నిజాంరాష్ట్రమునుండి కాలినడకను శ్రీశైలపర్వతమునకు పోవువారు ఈగ్రామమునుండియే వెళ్ళవలయును. ఇచ్చటినుండియే శ్రీశైలారణ్యము ప్రారంభమగును. ౧౦-౧౨ సంవత్సరముల క్రిందటివరకు ఘోరతర మహారణ్యముగా యుండి ౨౭ జిల్లాలవారికి కాలిసేక కలపదుంగలును లభించుచుండెను. ఇప్పుడు నాగిరెడ్డిగారు నూతన కృషికులకు లక్ష ఎకరముల భూమిని పేద్యముకొరకై ఇచ్చి సుమారు ౧౦-౧౨ పల్లెగ్రామములను కట్టించినారు. ఇప్పటికిని ఆ పరిసరములలోని యరణ్యములు కన్నులకు చాల యింపొనర్చును. పెద్దరేస్ఖ లేళ్ళు మున్నగు మృగములు చూచువారలకు చాల సంతోషము గలుగజేయును. నిజాంరాష్ట్రమందు యింతటి యానంద దాయకమగు ప్రదేశమున్నదనికూడ చాలమందికి తెలియనే తెలియదు. తెలిసినచో ఆరోగ్యముకొరకును ఆనందముకొరకును ఎంతరో వ్యయపరచి ఎచ్చటికో పోవనక్కరలేదు. అట్టి ప్రదేశమును చూచినవారికే తెలియును. తెలుగానవర్ణించుట దుస్సాధ్యము.

హైదరాబాదు నుండి నవాబులు, అమీరులు, ఉన్నతాధికారులు మున్నగు మహాశయులు మృగయా క్రీడావినోదార్థమై అప్పుడప్పుడు వేగుచుండుటయు అచ్చంపేట అమ్రాబాదు మున్నగు గ్రామముల వర్తకులు చందాలువేసుకొని అచ్చట దుకాణములు పెట్టుటయు నాచారమై యున్నది. వెళ్ళువారికి వాసయోగ్యమగునట్టుల సర్కారువారు మంచి భవనములను నిర్మించి యున్నారు. ప్రత్యేకముగా వెళ్లి చూచుటకు వ్యయము అధికమగును.

హైదరాబాదునుండి గద్వాల వెళ్లు చిన్నరైలున జడ్చర్ల స్టేషనువద్ద రైలుదిగి నాగరకర్నూలు అచ్చంపేటమీదుగా వెళ్లవలయును. రు ౧-౧౨-౦ రైలు ఛార్జియు రు ౪-౦-౦ లు మోటారుఛార్జి యగును. హైదరాబాదునుండి ౧౧౫ మైళ్లదూరమున గలదు.

ప్రత్యేకముగా హైదరాబాదునుండియే వెళ్ళవలెనన్న టాక్సీలను ఏర్పాటుచేసి రానుపోను రు ౫౦-౦-౦ వ్యయముతో ముగియునట్లు చేయబడును. ఎక్కువమంది బయలుదేరినచో ఖర్చులు చాలతక్కువయగును. ఏతేదిన ఎన్నిగంటలకు ఎచ్చటినుండి మోటారు బయలుదేరునదియు ముందు తెలుపబడును గాన చూడగోరువారు దయచేసి ఈ క్రింది అడ్రసుకు తమపేర్లను తెలుపగలరని ప్రార్థన.

విధేయుడు

V, V. R,

c/o గోలకొండ పత్రికా

నోటీసు

నిజాంషాహిరోడ్డు (అబ్దుల్లారిసాలా) పై నుండు నాక్లయింటగు యం. వీ. కాళీకర్ గారు (మహాలక్ష్మికంపెనీ పెట్రోలువర్తకులు) తమదుకాణమునకు సమీపమునకున్న షాబాదరాళ్ల వర్తకులగు అబ్దుర్రహమాను యొక్క [363/18-615 నంబరుగల భూమినుండి సికింద్రాబాద వాస్తవ్యులగు జుక్కా నరసింహులుగారు ఖరీదుచేసినట్టి భాగము మొత్తము [153/7 Feet చదరపు గజముల భూమిని కొనబోవుచున్నారు. కావున సదరు అమ్మకమువిషయ మెవరికైన యభ్యంతరముండు వరకు నేటి తారీఖు మొదలు వారమురోజులలో మల నాక్లయింటగు కాళీకర్ గారితో కలసి తమ యభ్యంతరములను సూచించవచ్చును. లేనిపక్షమున బైనామారిజష్టరీ చేయించుకొనబడును.

బి. రామకృష్ణరావు

బి. ఏ. ఎల్. ఎల్. బి. హైకోర్టువకీలు

శాసనసభా సంస్కరణము

కార్యనిర్వాహకమువారు తలపెట్టుట

శాసనసభ్యుల సిఫార్సుచేసిన శాసనసభకు సంబంధించిన విధానముల సంస్కరించవలెనని కార్యనిర్వాహక వర్గము ఆలోచించుచున్నారు.

కాలమాన పరిస్థితులు

ఖుర్దాదు ౨౮ తో అంతమగువారము

శీతోష్ణస్థితి

తెలుగు జిల్లాలన్నింటిలోను, మహారాష్ట్ర భాగమందు కొన్ని జిల్లాలలోను అక్కడక్కడ తేలికవర్షము కురిసినది. మొత్తముమీద రాష్ట్రమునకంతటికిని సరాసరి ౧౧ అంగుళములు కురిసినది, ఆకసముమీద మబ్బులు కొద్దిగాయుండెను, ఎండలుఎక్కువగా ఉండెను.

పంటలు

సాగుకోత జరుగుచున్నది. కరీంనగరులోను, ఆదిలాబాదులోను కొలదిచోట్లలో ఈమధ్య వర్షమువలన నాటికి కొద్దిగా నష్టముకలిగినది. ఖరీఫుభూములు పంటకు సిద్ధము చేయబడుచున్నవి.

నీరు, మేతలు

వరంగల్లులో పశువులమేతయు, నల్గొండలో పచ్చికయు తక్కువయగుచున్నవి. ఈచోట్లతప్ప తక్కిన అంతటను త్రాగుటకునీరును, పశువులమేతయు లభించుచునే యున్నవి

ధాన్యముల ధరలు

గోధుమలు	పాలీ రూ ౧ కి	౯	సేర్లు	
బియ్యము	,,	,,	౯॥	,,
జొన్నలు	,,	,,	౧౭	,,

కాలమాన స్థితి

౩౧ ఖుర్దాదు ౧౯౪౯ తో అంతమగు వారము

శీతోష్ణస్థితి

ఈవారమంతయు ఆకాశము నిర్మలముగా నుండెను ఎండలు మట్టసముగా నుండెను.

పంటలు

సాగుకోత జరుగుచున్నది. ఖరీఫుభూములు దున్నబడుచున్నవి.

నీరు, మేత

త్రాగుటకునీరును, పశువులమేతయు చాలియేయున్నవి. నల్గొండజిల్లాలో దేవరకొండలోమాత్రము ముసిటియుబ్బంది ప్రారంభమైనది. వరంగల్లు, నిజామాబాదుజిల్లాలలో అక్కడక్కడ నల్గొండజిల్లాలో కొన్నిచోట్ల పశువులమేత లభించుట కష్టమగుచున్నది, వరంగల్లు, నల్గొండ, బీడు, పర్భణి, ఉస్మానాబాదు జిల్లాలలో పశువ్యాధి గలదు.

ధాన్యముల ధరలు

గోధుమలు	పాలీ రూ ౧ కి	౯	సేర్లు	
బియ్యము	,,	,,	౯॥	,,
జొన్నలు	,,	,,	౧౭	,,

జనన మరణములు

౨౩ ఖుర్దాదు ౧౯౪౯ ఫ॥ తో అంతమగువారములో హైదరాబాదు మునిసిపాలిటీకి లోబడిన ప్రదేశములో మొత్తము ౨౭౨ మంది మరణించిరి. ౯౩మంది జన్మించిరి. మరణించినవారిలో ౯౭మందికి మలేరియా, ౧౨మందికి స్ఫోటకము, ఇరువురికి సెప్టురుకేసులు. ౯౭మందికి యితరరోగములు మరణకారణములై యుండెను, జన్మించినవారిలో ౫౪ మంది పురుషులు, ౪౩మంది స్త్రీలు.

బీదరుజిల్లాలో నిప్పంటుకొనుట

హైదరాబాదునుండి ఫైరుయింజను పోవుట

బీదరుజిల్లానుండి యీవిషయము తెలియుచున్నది. ఈ ౧౦ వ తేది రాత్రి బీదరులో నూనె యంత్రాలయమువద్ద నిప్పంటుకొనెను. సిరు తక్కువయున్న కారణముచేతను [సాయిరయిజను] సిటిని ఎక్సజిన్యు యంత్రము లేనందువలన అగ్నిహోత్రజ్వాలలు హెచ్చి చాల నష్టము కలుగజేసెను ఇట్టిసంగతి వెంటనే రక్షకశాఖవారికి తెలియ యుబడెను వెంబ పేవారు అచటికి వచ్చిరి. అవ్వల్ తాలుక్దారుగారికిని ఈసంగతి తెలిసియుండి వారలుకూడ అచటికి దయచేసి వెంటనే ఒక మనుష్యుని పైరుమాస్టరగు మిస్టరు నాయుడుగారి వద్దకు పంపించిరి. మరియు అన్ని సంగతులు ఈ త్తరముద్వారా తెల్పియుండిరి హైదరాబాదునుంచి సిటెనెగజిన్యు యంత్రము వెళ్లెను, ఈమధ్యకాలములో మిస్టరు నాయుడు పైరుమాస్టరుగారు తమ మోటారులో అచటికి వెళ్లియుండిరి. సిటి సహాకై జరుగు కష్టములను తెలిసికొనిరి. ఆయినను దూరప్రదేశమునుంచి సిటిని సప్లయిచేసి అగ్నిహోత్రము చల్లార్చిరి

నష్టపడినవారల ముఖతః చాలా నష్టము కలిగినట్లు తెలియుచున్నది. నిప్పంటుకొనుటకు తగినకారణమేదో యింకను తెల్లముకాలేదు

ఉద్యోగ విషయములు

మహారాజా సర్ సదరుల్మహాం బహాదురు మాల్గుజారి మునుంప్రకారము మౌల్వీ మహమూదుఅలీఖాన్ సా॥ తాలుకదారు డివిజను కీపింగును మరియు నవ్వాబు అహమదుయారజంగు బహద్దరు సువ్వాంతాలుక్దారు డివిజన్ కలబ్గూరుకును మార్చబడినారు.

మౌల్వి మహమూదుఅలీఖాన్ సా॥ సువ్వంతాలుక్దారు ప్రస్తుతము సెలవుమీద యుండుటచే కలబుగూరికి సువ్వంతాలుక్దారి పదవిలో గులాందస్తగీరు తహసీల్దారు తా॥జనగామకు తాత్కాలికముగా పనిచేయుట కేర్పాటుచేయబడిరి

మంత్రిమండలిసభ

ప్రస్తుతము బాలెమకూమతుయొక్క సభ నడారతు పైన స్మా అక్బరు హైదరి నవ్వాబు హైదరునవాజజంగు బహద్దరు సదరుల్ మహాం హైనాన్సిగారు నడుపుచున్నారు.

మౌలవీముజఫర్ హుసేన్ సా॥ నాజ్మి జాయంటు సదరు నాజం కోత్వాలిగారు (ఆజ్ఞాయె జోక్స్)గారు దౌరనుంచి తీరు ౯ వ తేదీ తిరిగి వచ్చియుండిరి,

పూజారులను నిర్దయగా చంపుట

హైదరాబాదు ౧౦ వతీరు కొర్వారు ఇస్టేటులో దేవాలయమందున్న ఇద్దరు పూజారులను నిర్దయగా చంపిరని తెలియుచున్నది శవము దేవాలయపు ప్రక్కయింటిలో తాళము వేయబడిన గదిలో రా రోజులవరకు ఉండెను పంజానామా ఆయిన తరుపరి పోలీసువారు శవములను వారి బంధువుల కప్పగించిరి. తరువాత శవములను పురాతన మాతెనహర పురానాపూల్ దహనము చేయబడెను నేరస్తులలో కొందరిని పోలీసువారు పట్టుకొనిరి. మిగత నేరస్థులకొరకై పోలీసువారు తీవ్రముగా వెదకుచున్నారు.

చంపబడిన పూజారి బ్రతికియుండుకాలమున తాను తన తోడబుట్టువు ఊళ్ళోనుండి రలిసి దేవాలయపు ప్రక్కగదిలో నుండెడివారు ఒకానొకరోజు వారుభయులు కలిసి తాడిచెట్టులకి వెళ్లిరి తరువాత వారుభయులును ఎవ్వరు ఎవరికను ఉండి కనుబడలేదు తరువాత కొన్నిరోజులకు వారి స్నేహితుడు వారలజాడను నిమిత్తము అచటికివచ్చి వెదకెనుకొని నావెదకుట కొరగారి సంవంతరము దేవాలయపు ప్రక్కగదిలో యున్నారలని తెలుసుకొని ఆవిట మూడగా అగదికి తాళ ముండుటచే గ్రామజనుల యొదుట తాళము విప్పి లోపలికి వెళ్లెను అంతనచట చూడగా వాకిలిలో చంపబడిన స్త్రీయును మరియు గదిలో చంపబడిన పురుషుడును కానబడిరి. వెంటనే యతడు పోలీసువారికి తెలియజేసెను. పోలీసు అధికారి చంపబడిన పూజారీల శవములను మరియు సామానులను పరీక్షచేసిరి నేరస్తులను పట్టుకొనుటకై పోలీసువారు వెదకుచున్నారు,

విద్యాశాఖ పరీక్షా ఫలితములు స్థ ౧౩౪౩ ఫసలీని ఆ కొనులచే ప్రకటించబడినవి.

హైదరాబాదు ఆర్యసమాజ వార్షికోత్సవము

రెండవరోజు మహోత్సవము

3 తీరు ౧౩౪౩ ఫసలీ శనివారమునాడు హైదరాబాదు ఆర్యసమాజమువారి ౪౦ వార్షికోత్సవములో రెండవరోజు, మొదటిరోజుకాని పండిత రామచంద్రజీగారు రెండవరోజు వచ్చుటచే సభ్యుల సంఖ్యఅధికమయ్యెను సాయంకాలము ౬ గంటలకుసుల్తాన్ బజారులో దేవిడీస్ బాగునకుసుమారు వేయిమందిజనులు వచ్చియుండిరి. స్వామి శంకరానందగారు ,,యజుర్వేదము,, ను గూర్చి సుమారు ఒక గంట కాలము ఉపన్యసించిరి. వారు హిందువుల నిత్యజీవితములో దాని ప్రాముఖ్యము ఎక్కువయని నిరూపించిరి పండిత్ రామచంద్రజీగారు ,,విశ్వమతము,, ను గూర్చి ఉపన్యసించిరి. వైదిక మతము అనగా హిందూమతము విశ్వమునకంతటికిని మతము కాగలుటకు తక్కిన మతములన్నింటికంటె ఎక్కువ అర్హతగలదై యున్నదని వి రామచంద్రజీగారు సప్రమాణముగ నిరూపించిరి. వారు అనేక గ్రంథములనుండి ప్రమాణము చెత్తి చూపించిరిగాని ఇతర మతము లోపముల ప్రశంసనే ఎత్తుకొనలేదు. మతవిషయము పైచర్చలు జరుపబడు నని యు, వాటిలో యితరమతస్థులకూడ పాల్గొనుటకై ఆహ్వానింప బడుదురనియు మొదట ప్రకటింప బడినను తర్వాత యిది కార్యక్రమమునుండి తీసివేయుబడెను

ఆర్యసమాజము హైదరాబాదు
౧౯౩౩—౩౪ వార్షికనివేదిక

(౧) గతసంవత్సరము వార్షికోత్సవము 2 ఏప్రియల్ నుండి ౧౦ ఏప్రియల్ ౧౯౩౩ వరకు దేవిడీ—శోభలో జరిగినది. పండిత రామచంద్రజీ దహిలవి పండిత అయోధ్యా ప్రసాదు బి. ఏ. మున్నగువారు ఉపన్యసించిరి హిందువులు, ముసల్మానులు క్రైస్తవులు మున్నగు మతములవారందరు సభకేతెంచిరి తరువారు బొల్లారం సికిం దాబాదు గోసామహల్ మొదలగు సంసలపక్షమున ఉపన్యాసము లిప్పింపబడినవి

(౨) మౌలానా సిద్ధిగ దీన్ దారుగారు సర్వమతమహాసభను గూర్చి నిశ్చయించి ఆర్యసమాజమును కూడ ప్రతినిధిని పంపుటకు కోరియుండిరి గాని మహాసభకు ప్రతినిధి నియమము పెట్టుటచే ఆర్యసమాజ పక్షమున ప్రతినిధిని పంపుటకు వీలు లేదని చెప్పబడెను.

తరువాత జరిగినసభను గురుము సిసివేయుటవె సమాజ పక్షమున పండిత నరేంద్రజీగారు సభకు వెడలి యచ్చటయుపన్యాసము నొసంగిరి

(౩) పండిత నరేంద్రజీగారు ఆల్యాబాద, కాచిగూడెం, కారవాన్, డబ్బిపురం లాలుదర్వాజా మొదలగుప్రదేశములలో యుపన్యాసములిచ్చిరి.

(౪) అక్టోబరు ౪ తేదినుండి ౧౦ తేది వరకు స్వామి దయానందసరస్వతి స్వాములవారి వర్ధంతి మహావైభవముగా జరిగినది. స్వామి కర్మానందజీ పండిత నరేంద్రజీ వినాయకరావు విద్యాలంకార బారిష్టరు, మనోహరసింగు ఎం. ఏ. యల్. యల్. బి. మున్నగు వారు వారి ఉపన్యసించిరి.

(౫) శ్రద్ధానంద జయంతి 27 డిసెంబరు నుండి 29 డిసెంబరువరకు జరిగినది. అనేకులు గుంపులు గుంపులుగా సభకు వచ్చి సభయందు పాల్గొనిరి. విద్యాలంకార వినాయకరావు బారిష్టరు పండిత భారతభూషణ జీ. నారాయణదత్తు విద్యాలంకారగారు యుపన్యసించిరి.

(౬) 2 జూన్ 1933 తేదిన సమాజపు ఎన్నికలు జరిగినవి.

(౭) ప్రతిశుక్రవారము ఆర్యసమాజ మందిరమున ఉపన్యాసములు జరుపబడెను. సరటుసంఖ్యల సంఖ్య 60 — 70 వరకు ఉండెను.

(౮) ఈసంవత్సరము మొత్తము ౬౦ సంస్కారములు జరిగినవి

- 2 వివాహములు
- 5 నామకరణములు
- 14 ఉపనయనములు
- 4 వేదారంభములు
- 8 పుట్టువెంట్రుకలు
- 2 గురూపదేశములు
- 2 జాతకర్మలు
- 2 కర్ణవేధనములు
- 2 పునర్వివాహములు
- 6 అంత్యేష్టి సంస్కారములు

శుద్ధి—౮ పాతముసల్మానులు

9 క్రొత్త [నూ] ముసల్మానులను శుద్ధిచేసి హిందూమత స్వీకార మిప్పింపబడెను.

ప్రచారము — పండిత నరేంద్రజీ సమాజపక్షమున నల్లగొండ, నిజామాబాదు నాందేడు, పర్బని, హింగోలి, జాల్నా, ఔరంగాబాదు హాల్లిఖేడు, కోడ్గిరు, కరీంనగరు జహీరాబాదు, సిద్ధిపేట వగైరా గ్రామములలో ప్రచారముచేసిరి. ప్రచారఫలితముగా నిజామాబాదులో సమాజ మేర్పడెను

కావలయును

విక్టోరియా మెమోరియల్ అర్ఫనేజ్ సరూర్ నగర్ ఆడుపిల్లల కొరకు ఒక్క తెలుగు ఉపాధ్యాయురాలు కావలయును ౩౦ రూపాయలనుంచి ౬౦ వరకు గ్రేడుయివ్వబడును ఇట్టి ఉపాధ్యాయురాలు వంటరిగా గాని, విధవరాలుగా గాని ఉండవలయును. ఆమె వయస్సు ౪౦ సంవత్సరములకు తక్కువ ఉండకూడదు. ఇచ్చటనే యుండుటకు యిల్లుయివ్వబడును హిందూమత శాస్త్రము చక్కగా తెలసి ఉండవలెను. నాల్గవతంగతివరకు పిల్లలకు చదువు చెప్పవలసి యున్నది. ఉపాధ్యాయురాలు ముఖ్యముగా పూడవలయును. విద్యా సర్టిఫికెట్లున్న కులము పేరున్న అర్జీలో వ్రాయవలయును. తీరు నెల ౨౫ తేది ౧౩౪౩ ఫస్లిలోగా అర్జీ మొహతమిమ్ అనుకుచేయవలయును.

సి. ఇ. ఆలెక్సు.

మొహతమిమ్.

వ్యాసకర్తలకు విన్నపము

గోలకొండపత్రిక తొమ్మిదవ సంవత్సర సంచికకై పంపబడిన వ్యాసములు కొన్ని ఆలస్యముగా చేరినవి మావద్దయున్నవి. వ్యాసకర్త లంగీకరించుచో వాటిని క్రమముగా పత్రికయందు ప్రకటించగలము. దీనికి వ్యాసకర్తలు దయతో అంగీకరింతురని నమ్ముచున్నాము ఉపయోగింపజాలని వ్యాసములను వ్యాసకర్తలకు వాపసుచేయగలము.

సంపాదకుడు.

గోలకొండ పత్రిక

(శ్రీభావనామ సం॥ నిజ వైశాఖ శు॥ ౪

గురువారము

పురపాలక సంఘము

మన కర్తవ్యములు:

౧

క్రొత్త ఖానూను ప్రకారము మన పురపాలక సంఘమున "స్వపరిపాలనము" ప్రారంభమగుచున్నది అనగా ప్రజాప్రతినిధులు నగరపాలనములో భాగము గొనబోవుచున్నారు అదిపూర్తిగా ప్రజలచేతిలోనికి వచ్చినదని పొరపాటు పడవలసినపనిలేదు ఏలయనగా మొత్తము ౩౬ సభాసదులుందురు కానివారిలో ౧౩ మంది మాత్రమే ప్రజలవలన ఎన్నుకొనబడెదరు కనుక ఈపదముగ్గురు ఏకాభిప్రాయులైనను వీరిమాట చెల్లితీరునన వీలులేదు ఎందుచేతననగా అవతలిపక్షమువారు ౨౩ మందిఉందురు బహుజనాభిప్రాయమే విషయముల తీర్మానించగలదు. కనుక అభిప్రాయభేదములు వచ్చినప్పుడు ప్రజాభిప్రాయమే జయించుననుటకు వీలులేదు అయినను, ఏమియులేనిదానికంటె కొంత మేలైనది ప్రజాభిప్రాయము బయటబడుట కవకాశముకలదు. కనుక నగరవాసులు ౧౩ వార్డులకును ప్రజాభిప్రాయము ప్రకటించునట్టి ఉత్సాహవంతులనే యెన్నుకొనవలయును కాని మోమోటముకొరకు గాని, పెద్దలెవరో చెప్పినారనిగాని, మతమును కులమును దృష్టిలోనుంచిగాని తమవోటు నియ్యగూడదు ఇదివోటరులకు వారిముఖ్యవిధి

మునుపు, ఇప్పుడు

ఇంతకుపూర్వము పురపాలక సంఘములో ప్రజాభిప్రాయమునకు చోటులేదు ఇప్పుడు ప్రజలే పురపాలనము చేయుచున్నారను మార్గము కొంత ఆరంభమగుచున్నది పూర్వము సర్కారువారి తమ ఉద్యోగస్థుల ద్వారా నగరపారిశుధ్యము మున్నగుపనుల చేయించుచున్నారు కనుక వారికి నగరవాసులు కృతజ్ఞులైయుండవలెనని అనిపించుచుండెను ఇప్పుడట్లుకాదు నగరము పన్నులిచ్చుమనమే పాలింతుము. పురపాలక సంఘపు ఉద్యోగస్థులందరు నగరవాసులగు మారు సేవకులు అని చెప్పవచ్చును అధికారులకు మనము కృతజ్ఞత చూపవలసిన పనిలేదు. వారు బాగుగా పనిచేసినచో మెచ్చుకొనవచ్చును. బాగుగాచేయనిచో గర్హించి మన ప్రతినిధుల ద్వారా ఉద్యోగమునుండి తొలగించవచ్చును వేయేల? మునుపు మనము నగరపాలనములో దాసులము. ముందు మనము యజమానులము. ఈవిధముగా మనపురపాలక సంఘము మనకు సంపూర్ణాధికార మియ్యకపోయినను నగరపాలనవిషయమున నగరవాసులగు పన్నులిచ్చు మనయందరికి యాజమాన్యము నిచ్చుచున్నది; ఇది మనలో నాత్మగౌరవము, బాధ్యత, కార్యశూరత కలిగించగలదు ప్రస్తుతమీ యాజమాన్యము స్థానికమగు నగర పాలనము విషయమున మాత్రమే కలుగుచున్నది ముందు మహా ప్రభువుగారు మనకిట్టి యధికారమే దేశపాలనము విషయమున యియ్యనున్నారు ఇప్పుడు దొరుకుచున్నది. స్థానిక స్వపరిపాలనము [local self-govt.]; ముందువచ్చునది స్వపరిపాలనము, లేక బాధ్యతాయుత పరిపాలనము [Self-govt or Responseble govt,] కనుక యిప్పుడు దొరకిన హక్కులను మనము చక్కగా నుపయోగించి వృద్ధికొరకు మన అర్హతను ప్రదర్శింప వలసిన సమయము వచ్చినది?

అధికారలోపము

నగర పాలనములో మనకు ఇప్పుడైనను కొన్ని ముఖ్యములైనవి యియ్యలేదు. పట్టణము యొక్క వెలుతురుపని ఒక ప్రత్యేక డిపార్టుమెంటు (శాఖ) కు [Electricity] అప్పగించబడి యున్నది. నగరాలంకరణము వేరొక మహాకమాకు [City-Improvement] ఇయ్యబడినది. నేల క్రిందనుండిపోవుమురికికాలువలపని [Drainage] మరియొక కార్యాలయమువారి యధీనమైయున్నది. నీటివసతులు [Water works] మరియొకరి స్వాధీనమునన్నవి. నగరవాసుల విద్య విద్యాశాఖవారి చేతిలోనున్నది. ఈవిధముగా నగరవాసుల సుఖసాధనములగు పనులు ప్రభుత్వముచేతిలోనే ఉన్నప్పుడు ఇక పురపాలక సంఘమువారివద్ద ఉన్నదేమిటి? అని ప్రశ్నకలుగుచున్నది!

మిగిలినదేమి?

క్రొత్త ఖానూనువలన మనకు కలిగిన ముఖ్యమగు అధికారము స్థానిక స్వపరిపాలనము ఆరంభమైనది." అను సంతోషమే మనముచేయగల పనులు (౧) వృత్తులనుబట్టి నగరమును విభాగించుట (౨) దారులను విశాలపరచుట, కాపాడుట (౩) రాకపోకలకుగల సాధనముల సంస్కరించుట (౪) బాజారుల క్రమపరచుట (౫) కొలతలు తూనికలు వీనిని సరిచేయుట (౬) వస్తువులలో చెడువిధమగు పదార్థములు కలుపకుండజేయుట (౭) నీతికిని ఆరోగ్యమునకును భంగకరమగు వృత్తులను బాధాకరములు కాకుండునట్లుచేయుట ఇత్యాదులుకలవు, క్రొత్తఖానూనులో మార్పులు జరుగు మంచికాలము వచ్చువరకు మనము ఉన్నదానితో తృప్తి పొందవలసియున్నది.

కావున పన్నులిచ్చువారును, సభాసదులు కాగోరు అభ్యర్థులును జాగరూకతతోను, సద్బుద్ధితోను పనిచేయవలయును. ప్రజాహితకార్యములందు నిరాడంబరమగు ఉత్సాహముకల అభ్యర్థులనే ఎన్నుకొనవలెను. లంచముల కాశపడగూడదు. విద్యావంతులగు అభ్యర్థులను ప్రజాసేవయే దృష్టి యందుంచి యెన్నికల కొరకు యత్నించవలయును. మంచి అభ్యర్థులను ఎన్నుకొనినచో వోటరులకు ఆరోగ్యాలను దుష్కీర్తి కలుగును. నగరవాసులు జాగ్రత్తతో మెలగుదురుగాక!

సోషలిజము!

సాధారణముగా బ్రిటిషువారికి రష్యావారి సోషలిజము, కమ్యూనిజము అనునవి గిట్టనివస్తువులు. మనరాష్ట్రమునానుకొని యుండు మద్రాసు రాష్ట్రములో ఇపుడు ఈనాందారుల ఈనాంభూములవిషయమై జరుగుచుండు వాదోపవాదముల లో భూమ్యాదాయ శాఖామంత్రియగు ఆంగ్లేయుడు ఈనాందారులకు తమ ఈనాములలో సర్వస్వతంత్రాధికారము లేదను పక్షమున అవలంబించుట ఆశ్చర్యముగా నున్నది ఈనాములలో కొన్నిటియందు ఈనాముదారునికి కుడివారం మేల్వారం హక్కులు రెండునుగలవు ఎటువంటిచోట్ల గలవో ఎటువంటిచోట్లలేవో నిర్ణయించుట న్యాయస్థానముల చేతులలోనుండినచే గాని న్యాయము దక్కదు అయితే ఈమధ్య మదరాసు శాసనసభలో ప్రధానమంత్రియగు బొబ్బిలిరాజాగారు ఈనాందారులనుండి భూమిదానవిక్రయాధికారములను దీసివేయుటకై ఒక శాసనమును నిర్మించి చర్చకు దెచ్చియున్నారు రైతులకుమేలుచేయుటకై ఈచట్టము ఉద్దేశింపబడినదట. మదరాసురాష్ట్రమందలి రైతులు ఈఆర్థికదుస్స్థితిలో తాముపూర్వపుశిస్తులను కట్టలేమనియు అధమపక్షము రూపాయకు నాలుగు అణాలవంతున నైనను శిస్తు మాఫీయవలసినదనియు ఎంతో దూరము ప్రార్థించినను దానిని ఈజేర్పజాలనివారు ఇపుడు ఈవిధముగా శాసనముచేసి ఒకపక్షమువారికి అన్యాయము కలిగించజూచుట సోషలిజమేనా అంతకంటె వేరేయేమైనను కలదా? రైతులకు మేలుచేయుటకు మరెన్ని మార్గములులేవు. ఈనాందారులు వసూలుచేయుశిస్తులకు ఒక న్యాయమైన హద్దునేర్పరచుట సరిగానుండును కాని అతనినుండి భూమిని తొలగించుట క్రూరము. ఈ క్రూరము మరికొన్ని ఇతరక్రూరములకు మార్గముచూపి రాష్ట్రములో రక్తపాతమునకు అవకాశము కలిగించవచ్చును. ఇంతకును ఆంగ్లేయుడైన భూమ్యాదాయ శాఖామంత్రివర్యుడు ఈక్రొత్త శాసనమును చట్టముల పట్టికలోకి ఎక్కించుటకై పట్టుబట్టుట ఆశ్చర్యములలో ఆశ్చర్యము

గైర్మల్కీతో కంట్రాక్టు

మనరాష్ట్రమందలి ప్రస్తుత పరిస్థితులు విమానప్రయాణము అవసరమగునట్టివికావు ఒక వస్తువుయొక్క విలువ దానిఅవసరమును బట్టియుండునను ఆర్థికసూత్రమును అందరు అంగీకరించుచో ఇపుడు మన రాష్ట్రమందు విమాన సౌకర్యములను ఏర్పరచుటకై ధనవ్యయముచేయుట కోరదగినదికాదని ఒప్పుకొనవలెను. అందులోను హైద్రాబాదుమీదుగా మదరాసునకు విమానము నడిపించుటకై కంట్రాక్టు టాటాకంపెనీవారికీయబడినదన ఖర్చుచేయబడిన దానికి ఫలము మరియొకత తక్కువైనదో గమనించవచ్చును మనరాష్ట్రీయులలోనే ఒకరు హైద్రాబాదురాష్ట్రములో నడిపించవలసిన విమానమును నేనే నడిపించెదనని ముందుకువచ్చినపుడు అతని త్రోసివేసి అన్యరాష్ట్రీయునితో కంటాక్టు నేర్పరచుకొనుటకు ప్రభుత్వము వారికి ప్రబల కారణమేదైనను ఉండవలెను. రాష్ట్రీయుడు సమర్థుడై యున్నప్పుడు ఇటువంటిచర్య అతనికి ఆత్మగౌరవభంగ మనిపించుటలో ఆశ్చర్యములేదు ప్రభుత్వమువారివలన ఈవిషయమున యథార్థము తెలిసిన బాగుండునుగదా!

కాలేజిగరల్

ఏ నాటక ప్రయోగము గాని ప్రేక్షకులకు ఆనందము నిచ్చుటకు కవి ప్రవీణుడైనను చాలును, నాటకమందలి కథా సన్నివేశము రమ్యముగా నున్న నుచాలును, నటులు సమర్థులైనను చాలును—అని శ్రీహర్షుడు రత్నావళిలో చెప్పియున్నాడు. ఈకాలమున ఆంధ్రలోకమున భవభూతి, కాళిదాసులవంటి మహాకవులుగాని ఉత్తరరామచరిత్ర, శాకుంతలములవంటి నాటకములుగాని అరుదు లేవనియే చెప్పవచ్చును. నాటకములకు కర్తృత్వలకును ప్రసిద్ధి కలకుచున్నను పలుసందర్భములలో నటులసామర్థ్యమే దానికి కారణమని నమ్మవచ్చును. మొన్న తేది ౧౦ వ తేది రాత్రి వివేకవర్ధని థియేటరులో రాజమండ్రి హిందూ నాటకసమాజము వారు ప్రయోగించిన కాలేజిగరల్, దీనికి అపవాదము కాలేదు

ఈనాటకములో హాస్యముతో కనబడునది ప్రాచీనమార్గ విశ్వాసములకును భారత దేశమందు ఆంగ్ల విద్యాసంపర్క ప్రభావముచే పుట్టిన క్రొత్తభావములకును గలవిరోధము అందు ప్రాచీన మూఢవిశ్వాసములను పరిహాస లక్ష్యముగ జేయుటకు ఉపయోగించిన హాస్యరసమును అవధానిగారి భూమికనుధరించినవారు కడు ప్రశంసనీయముగా పోషించిరి సభికులు అవధానిగారిరాకకు ఎదురుచూచి నట్లు [illegible]రాకకు ఎదురు చూచియుండరు ఆ గొంతు ఆ వగనికి తగియున్నది తహసీల్దారు ఆంధ్రదేశమున నేడు పెనప్రమ్ముకొనుచుండు తహసీల్దారప్రౌఢివిద్యమును సరిగా నిర్వహించినాడు నవీన నాగరికతలోపములు ప్రాచీననాగరికతలోపములు ఇతనియందు సమ్మేళనమును పొందినవి ఈసమ్మేళనము నిపుణముగా ప్రదర్శింపబడినది తాను పెండ్లియాడిన కనకరాజేశ్వరి ఇంటిలో అన్ని పనులను చేయుచు కష్టపడుచున్న నజాలి యొకసారి, కనక రాజేశ్వరికి చీపురుకట్టదెబ్బయొకటి, ఇట్టివే బ్రిటిషుఆంధ్రదేశమున పెనవు గళ్ళొనుచుండు ఉన్నతప్రభుత్వోద్యోగులయందుండు వైచిత్ర్యములు

మిస్ రంగావంటి కాలేజి విద్యార్థినులు మదరాసులో సాధారణదృశ్యముకాదని ఆ వేషులు చెప్పునట్టి విషయమే బహుశా నాటకమురచించిన కవిగారి దృష్టియందు ఇదేకుండియుండును కాబోలు మొన్నటి నాటకములో మిస్ రంగకుసంబంధించిన నాటక భాగములలో ప్రేక్షకులు మెచ్చుకొనదగినవి స్త్రీ స్వాతంత్ర్యమును సమర్థించు ఘట్టములు నేడు ఆంగ్ల విద్యాసంపర్కము గల స్త్రీలకు స్త్రీస్వాతంత్ర్యమునకు విరోధముగాని, స్త్రీగౌరవమునకు లోపముగాని నుప్రహాయులు ఒకవిద్యావల పలుమారు చెప్పినట్లు అటువంటివి ఒప్పనుండించును" ఈ "ఒప్పనుంట" మొన్నటి నాటకమునందు నేర్పుతో అభినయింపబడినది చిరకాలము పురుషులు విధించునిర్బంధములకులోనై "స్త్రీలకు స్వాతంత్ర్యమునకు తగదు" అను అభిప్రాయము రాజ్యమేలు వాతావరణములోనుండు స్త్రీలకు పశ్చిమవిద్య వర్ధిల్లుటచే "స్త్రీలకు మాత్రమే ఈ నిర్బంధము లెందుకు? స్త్రీలు స్వాతంత్ర్యమునకు అనర్హులనుట అన్యాయము" అని తోచినపుడు వారిహృదయములు ఎంత కోపోద్వేగముతో నుండునో ఊహించుడు ఈ కోపవిలాసములు నాటకమున చక్కగా చూపబడినవి దౌర్భాగ్యవశమున మనదేశములో పురుషులు స్త్రీల స్వాతంత్ర్యమును పాశ్చాత్యదేశములందువలె—ముఖ్యముగా బ్రిటిషు దేశమునవలె—మొండిపట్టుతో అటంకములను కల్గించుటలేదు గనుక బ్రిటిషుదేశము మొదలగు పాశ్చాత్యదేశములలోవలె నదేశమున విద్యావతులైన స్త్రీలలో, ఆత్మాభిమానగాంభీర్యములను నిల్పుకొనుటకో పట్టుదల, ఈర్ష్య, కోపము కనబడిను ఏచవిరోధ ద్వేషములు మాత్రముఅయిను భావప్రదర్శన మిఈపరిస్థితికి తగినట్లే యుండెను సంభాషణలో భాషవిషయము మాత్రము —దీనికి కవిని ఆక్షేపింపవలసి యున్నది—ప్రకృతిపై సుద్ధ్యమున్నది తెలుగుభాషయు ఆంగ్లభాషయు మిశ్రితములుగా వచ్చును గాని గ్రాంథికాంధ్రమును సంభాషణలో ఆంగ్లముతో మిశ్రముచేయుట అసాధారణము, శృంగారరసము విషయమున అంతగా అభివర్ణింపదగినది కానరాదు విప్రలంభ శృంగారమునకు ఒకఘట్టము వచ్చెను గాని రసము వ్యంగ్యము కానుండెను

కాలేజి విద్యార్థులు మెలకువతోనే తయారైనారు విద్యోగసమస్య వలలోచిక్కుకొని యున్నను ఆవేశములు, [illegible] రెట్లుచేటెఅంధ్రి యువకుల గర్వమునకు దూరములుకావని నటులు చూపినారు. యధార్థస్థితికి తగినట్లు నాటకములోను నాయకత్వము, పనికిమాలిన" గ్రాడ్యుయేట్లు చేతులనుంచి తీసివేయబడినది ఈ అంశమున్ను ప్రదర్శనమందు గమనింపదగినదై యుండెను

కరుణరసము ఒకఘట్టమునందు మాత్రము కొంతపుష్టినిపొందెను ఇది ప్రభాకరునికి తల్లిమరణముచే కలిగిన దుఃఖమును అభినయించిన ఘట్టము సహృదయుల హృదయములను కదల్చుటకు కొంతవరకైనను కలిగిఉండెను అయినను హరనాథ భక్తుని తత్వోపదేశము నిముసములో ఆదుఃఖమును మాయముచేయుట మాత్రము నలువుగా నమ్ముటకు సాధ్యముగాకున్నది. కవి ఇటువంటి సంఘటనను ఏయుక్తితో కల్పించెనో!

కనకరాజేశ్వరి నిజముగా దయనీయురాలే. ఈ కనక రాజేశ్వరి చూపిన హరనాథభక్తి ప్రేక్షకుల మనస్సులందు గొప్ప ఉన్నత భావమును కల్గించునంత శక్తి లేకయుండెను మొత్తముమీద భక్తి సరిగానే యుండెను. మాతృమరణము తనసోదరునియందు కల్గించినంత హాటి దుఃఖము కనకరాజేశ్వరియందు కల్గించజాలకపోవుటకు కారణము హరనాథ భక్తి మహిమయో లేక ఆమెయొక్క గ్రహణ శక్తి లోపమో? అనురాగమున్నట్లే చెప్పుటయేగాని ముఖవిలాసమునందు సూచనసున్న

మొన్నటి నాటక ప్రదర్శనమునందు అవధాని తహసీల్దారు, కనకరాజేశ్వరి తండి—వీరల ప్రాచీన మార్గ విశ్వాసములు, వివ్యావంతులయొకటి వాటివలన జనించు హాస్యము, కాలేజిగరల్ యొక్క ఆత్మ గౌరవాభిమానము, ఆంధ్రగ్రాడ్యుయేట్ల పోకలు, కనకరాజేశ్వరి యొక్క అమాయకత్వము" అను మాటలలో సంగ్రహముగా వర్ణించవచ్చును

"కాలేజిగరల్" పాత్ర ప్రేక్షకుల గౌరవాదరములను ఆకర్షించునట్లు సృష్టింపబడియున్నచో స్త్రీస్వాతంత్ర్య పక్షమునకు బలమెక్కువ చేరియుండెడిది ఇపుడున్నట్లు పలువురికి ఆ పాత్ర హీనముగా సృజింపబడినదను అభిప్రాయము గలుగు అంతమూరము పోజాలకపోయినను, "కాలేజిగరల్" యొక్క స్త్రీస్వాతంత్ర్య వాదము ఎంతవరకు పురుషుల సానుభూతిని బడసియుండునో సందేహము కాని మిస్ రంగ మాత్రము అస్వాతంత్ర్యమందు స్త్రీల కెంత అభిమానముండునో ఆ అభిమానమును సంశయమున కవకాశములేనట్లు ప్రకటింపబడినది

సంస్కారము కావాలి

శ్రీమతి నళిని కుమారి.

ఇరవయ్యో శతాబ్దములో ఒకవింతమార్పుగలిగింది. పూర్వము ఉన్నప్పటికెని మధ్యకాలములో స్త్రీవిద్య లేకపొయ్యేటప్పటికి స్త్రీవిద్య "కావాలి కావాలి" అనేవాంఛ ప్రబలింది. అదీ అరాత్తుగా కొందరిలోనే ఆమార్పు కలిగేటప్పటికి చాల అనర్థకాలు కలిగాయి. ఇప్పుడంటే కొన్నికొన్ని చోట్ల, ఫ్రీగా కొన్ని కొన్ని చోట్ల తక్కువ "ఫీజు"లకు స్త్రీలకు చదువుచెప్తున్నారు. గాని, మునుపులేదిట్లా. ఆ స్త్రీవిద్య అందువల్ల ధనికులచేతుల్లోవుండేది. అందరికి లభ్యమయ్యేది కాదు. అదిగాక గొప్పవాడుచేస్తే నోరెత్తిమెవరూ అనలేరు. సామాన్యుడు అపనిచేస్తే ఒంటికాలిమీదలేస్తారు ప్రతివాడూ.

అందునుంచి ఏమైందంటే ఆడవాళ్ల చదువుకోవడం అంటే ఒకవిధంగా ఫేషనయింది చదువుకునే అడవాళ్లు ఒకవిధంగా వింతవ్యక్తులు అయ్యారు ఆడవాళ్లలో అప్పటినుంచి రెండురకాలు యేర్పడ్డాయి. చదువుకున్న వాళ్లు ఒకరకము చదువుకోనివాళ్లు ఒకరకము.

కాళ్లు కాలేనడివేసంగిలో చెప్పులు వేసుకోటానికి అందరుతగరు. చదువుకొన్న వాళ్లుఅర్హులు. పొట్టిరవికలు వేసుకోవాలంటే చదువుకోవాలి. కాలానికి తగినట్లుండాలంటే చదువుకోవాలి వాళ్లంటే ఏదోచదువుకుని అట్లావుంటారు మనకెందుకని నిరుత్సాహపు ఈసడింపులు.

ఈవిధముగా చేసేపనుల్లో నిర్వర్తించేవిధాయనకృత్యాలల్లో విభజనలు బయలుదేరాయి. చేయరానిపనులు యెవరైనాచేస్తే అపనిచేసినవారు చదువుకున్నవారా, చదువుకోనివారా అనే ప్రశ్న. చదువుకున్నవారికి "ఎక్స్యూజు" చదువుకోనివారికి అక్షతలు:

చదువుకున్నదాన్ని చేసుకుంటే అదిపనికా పాటకా. చెయ్యిపట్టుకొని 'క్లబ్బు'కు వెళ్లడానికగాని యింకెందుకు పనికిరాదని తీర్మానములు. నిజానికి చదువుకున్న వాళ్లు ప్రవర్తనవిషయములో తక్కిన స్త్రీలవలె ప్రవర్తించడం మానివేశారు, సహజంగా స్త్రీలకున్న లజ్జపడలేశారు. తక్కిన స్త్రీలవలె యింటిపనులుచేస్తే, "చదువుకున్నవాళ్లు"అని యెక్కడ అనకపోతారో అన్నభయము వినయవిధేయతలతో ప్రవర్తించితే ఎక్కడలోవమవస్తుందో తమకున్న సిగ్గిలకనిభీతి. పిల్లలను పెంచితే అనాగరికులు మోస్తరు గౌరవానికి లోటు. పిల్లలకుపాలి— అసహ్యము ఎవరైవని చాకుచేసుకుంటే చిన్నతనము. స్వంతైనవారు తమమంచికోసము చెప్పినను వినడానికి చిన్నతనము తనయింటిలో తనునిర్వర్తించవలసిన విధికృత్యము వంటచేయడం అంటేహాస్యాస్పదము ఎవరిబట్టలువారు చేతనైనప్పటికిశుభ్రము చేసుకుంటేహీనత్వము. బట్టలుకుట్టుకుంటే మర్యాదకుహీనత

మర్యాదమార్గములు చదువుకున్న సుటాల్లో కనబడవు. వినయవిధేయతలు అంతకంటేలేవు హిందూధర్మాన్ని అనుసరించడం అసలేలేదు. ఆఖరుకు బొట్టుమంగళ సూత్రము మొదలయినవి. ఫేషనుకుమిలి, అర్థములేకుండాపోయింది. చదువుకున్నవాళ్లలో సత్ప్రవర్తనకూడా తగ్గిపోయింది. కొన్నికొన్ని కాలేజీలు యిటువంటివాటికి ఫేమసులయ్యాయి. చదువుకోనివ్వడంఅంటే అప్పుపోసి వదలిపెట్టడం అయిందిచివరకి.

ఈమోస్తరుగా మగవారికి ఉపయోగపడువిద్య ఆడువారికిచెప్పించితే లాభములేకపోగా యిన్నికష్టములు కలుగుతున్నాయి. అన్నివిషయములలోను, అన్నిఅభిప్రాయములలోను పురుషులనే తమ ఆదర్శప్రాయాలుగా చూసుకుంటున్నారు. ఎక్సరసైజుచెయ్యాలంటే నాజూకుగా సాయంకాలము టెన్నిసు, బాడ్మింటన్ అంటే పుషారుగాని వంటకంటేకాదు. అట్లాప్రతివ్యక్తి ధిహజంగా వున్నటువంటివి వదలేశాయి. అవమానమయింది

ఎంతమందో స్త్రీలు ధోవతులవంటి అంచుచీరలు, మగవారివర్టులమోస్తరు గీతలరవికలు "పువ్వులు" అంటే ఆడవాండ్లందరు సాధారణముగా ఉపయోగించేవి చదువుకున్న ఆడవాళ్లకు చదువుకోని వాళ్లకు యిల్లాంటివిషయాలల్లోకూడా భేదముండాలి.

చదువుకున్నస్త్రీ ఎవరైన ధర్మనుచాలక స్త్రీకిసహజమైనరీతి ప్రవర్తించితే ఆమె వారియూహాప్రపంచకములో వెళ్లిబాగులది.

ఎన్నోయూనివర్సిటీలు స్త్రీలను ఎందుకు పనికిరాకుండాచేసాయి!

ఇప్పుడిప్పుడుకొంచెము యీవిషయములో సంస్కారముకలిగింది కొన్నికొన్నిచోట్ల స్త్రీపురుషులవిద్యలో ఎట్లాఅయినాకొంచెము భేదముండాలి ప్రపంచకజ్ఞానముకోసము మెట్రిక్యులేషను పరకు చదువాత స్త్రీలకు ఉపయోగించేవిద్య అవసరమనాలి.

ఏవ్యక్తి చేయువలసినపని ఆవ్యక్తి చేసేటట్లు విద్యగరిపే యూనివర్సిటీలుండాలి ఎక్కువలాభకారిగా ఉండకపోగా, అసలుదానికి నష్టమువచ్చేటట్లుంటే, దేశము సంఘము ఏంబాగుపడుతుంది? క్రొత్తగా కాస్త్రతాగడము నేర్చుకుని మొదటినుంచి తింటూవున్న అన్నము మరవిపోయే ప్రయత్నముచేస్తే ఏంలాభకారి?

స్త్రీవిద్య కావాలి కావాలిఅని ప్రాటుఫారము లెక్చర్లుయిచ్చేవారు, క్రియాపూర్వకముగా సంస్కారముచూపించేవారు, స్త్రీవిద్యాభివృద్ధికై పాటుపడేవారు, వాటికై ధనసహాయముచేసేవారు యీవిషయం కొంచెము ఆలోచించాలి.

సంఘముగాని దేశముగాని రాష్ట్రము గాని ఏదైన బాగుపడాలంటే స్త్రీలుయిందుకు బాగుపడాలి. క్రొత్తవియేవినేర్చుకున్నా ప్రాతవాటికి సహజమైనవాటికి మోసము రాగూడదు. కావున సంఘసంస్కార ప్రియులందరు యీ విషయమై చర్చించి తగిన చర్య తీసుకుందురుగాక.

జమాబందీ సన్నాహములు

[రైతు]

జమాబందీ అర్దిబెహెష్తునుండి అమర్దాదు వరకు [౪] నెలలు సేయుట నిజాంరాజ్య వాసులకు విదితము. మండు వేసవిలో ఎడిపోయినవా యున్నట్టు లున్న చెట్లు చిగిర్చుట, వానకాలములో పాడువడిన బీడులన్ని పచ్చికబయళ్ళగుట, చలికాలములో వెలవెలబారుచుండెడి కంచలు గడ్డిచె నిండి యుండుట ప్రకృతిసిద్ధము. ఆదేవిధముగా జమాబందిరాగానే రైతులు చీకాకులయి గ్రామాధికారుల మొదలుకొని జమాబందీ వాజావరకు ప్రయాసపడువారు కొందరు, పరమానందము బొందువారు కొందరు

అబ్బబ్బా! జమాబందీ స్మరణకువచ్చిన ఒడలు వడంకును. నోట మాటవెళ్ళదు కలము గడగడలాడి జారిపడు చున్నది. ఏఏటేట యెన్నియో లక్షలధనము ప్రభుత్వమునకు మరియు ప్రజలకు నష్టముగల్గుటయేగాక చెప్పవీలుగాని వృథా వ్యయ ప్రయాసలు జరుగుచున్నవి.

౧ పట్టేదారు గతించిన పదేండ్ల పట్వారీలకు పాతటి దొరికిన విధము. ఇనాందారు మరణించిన ఇంకొంచెము వ్యతుని వ [illegible] దానసంగ్రహమునకు జమాబందీ మహాపర్వము. బాపలకిచ్చిన దానముచె వ్యతుడు వైతరణీనదిని దాటి పెన్మూడిగా యమలోకము జేరినఖింగి గ్రామాధికారుల ధనసంగ్రహముచె జమాబందీయందు వారసులపేర్లు మార్చబడును. లేనియెడల చిత్రవిచిత్రవారసు లుత్పన్నులై కల్పిత దస్తావేజులతో కోర్టులెక్కి కొంపలగూలును. పదేండ్లపట్వారీలకు ప్రశ్నలివ్వజాలక పారిపోవువారు కొందరు [illegible] దరై కొళ్లజాపువారు కొందరు అప్పులపాలై నేలలనమ్ముకొనువారు కొందరు ఆదాలతు డిక్రీలను జిక్కువారుకొందరు అందరు ఆముస్లు జమాబందీలో కావలెను. ఇందుకు తగిన సంభావన ఇచ్చినవారి పని సున్న.

౨ వారం బోతు విగైరా నెలలు సేద్యము గానిమ్ము గాకపోనిమ్ము గ్రామోద్యోగుల తృప్తిజేసినయెడల [౧౦] ఎకరములు కిషుఅయినప్పటికి హద్దుదెలియక అందాజ [౧] ఎకరము సేద్యమైనదనియు యింకా చేనుకు తెగులుదగిలినదనియు లేక పశువుల మేపించి పైరు రూపుమాపి దుక్కి మన్ను కొడిచినారనియు ఏమేమో వ్రాసి వ్రాయించుటకు మంచి [illegible] యైన శ్రమపడి లెక్కజేయ ప్రయత్నించిన యెడల సందేహస్థలము పైకిదీసుకి వెళ్ళెరు. నిక్కచ్చిగా చూడగోరినయెడల పెక్కు చిక్కులుగల బాటదీయుదురు, దారిమధ్యన అడుసు లోయలు వగైరా వచ్చి తుదకు గమ్యస్థానముచేర వేరొకచోటకివెళ్లి వెళి [illegible] ఒకవేళ అనేలకెక్కి పసగూడినయెడల ఒంటొంట సున్నతో లేక ఏదైన కొంచెమునుస్తి మార్పుచేసుకొందురు ఏలననగా ఎంతమంచి బుద్ధి కొరియైనను సేగతిమందలె తగిదానివద్దనే యుంచుదురు కరణములతో వారిక [illegible] మిక్కిలి రైతులు వారింబోసి వ్యాగల నెలల సేద్యము సేయుచున్నాయినను అభూముద్దుట్టు అవరణిపట్టి పసుల పశువుల రానివ్వక స్త్రీయానవమ చెనవాసినిము పస్తులమవ గడ్డికోసి అమ్ముకొన్నాటయియు దొంగిగిలిన దిగించుదు

౩ కిష్కిభూమిలో తరీకౌష్తు చేసినయెడల అనుకూలురకు సక్ర గంగా షష్ఠినుండి అనియొంద్ల మధ్యన వేసిన కొత్తలింటువుల పాటీపదులుయు లేక జంగల్జాలు అనియు పప్పుగడజేసి పన్ను దప్పించుదురు ప్రతికూలుర పైకాలములో వేసినపంటలను తోడ్డుముజేసినను పాల్కుంటువేయు లేక ప్రాతమాగిత కరయోజాలయయోయెడల సర్కారిబంధారమునకు నష్టము గల్గించినారను యోతకీకను నవ్వుమ్రయుమ్యుడననాలు సేయుదురు స్నాతులు సర్కారు సంబంధ మల్క్రవరు [illegible] [illegible] పక్కలో [illegible] ప్రకారము [illegible] [illegible] తరీ జెసుకొన్నను సర్కారుకు [illegible] చక్రప్రకారం సేద్యము [illegible] రాయుట మరియు యీరైతుల తరకోఖీవలెన [illegible] [illegible] [illegible] సేద్యము [illegible] డి మున్నుడి పన్నుపు దీసుకొందురు. కరణంగారి కలములవను ఎల్లబుపల్లములు సమీపదూరము లన్నియు సమానము, అధికారులు జమాబందీలో మేజుబల్లలపై పటములు బరుచుకొని చూచుకొందురు. ఇదంతా శివాయి జమాబందీ చిత్రము. మాకిదగూర్చి రెండవసారి చూడుడు

సలహాదారునికి సలహా

శ్రీభావనామ సం॥ చైత్ర బ౧౩ (౨౬-౪-౧౯౩౪) నాటి గోలకొండ పత్రికయొక్క సలహాదారుడు పేరు ప్రకటింప నిచ్చగించని ప్రకారముదైనను తన మనస్సంకల్పమును కప్పిపుచ్చక మనలోమాటగా ఉదాహరణములతో సలహానొప్పు సాహసించినందులకైనను సంతోషింపనగును తెలియజెప్పదలచుకొన్న సరసుడు ఛలోక్తిగాక స్థిరమైన బుద్ధితో, స్థిరమైన ప్రకటనలపై, స్థిరసంకల్పుల మాటలపై సుద్దులుచెప్పుటే సమంజసమగును ఆయినను వీరితలంపులలోగల తథ్యము ను తెలియజెప్పట తగునని తలంచెదను

ఆంధ్రపత్రిక వ్యాకీయవిలేఖరి ౧౫-౪-౩౪ తేదీన ప్రకటించినవార్తపై శ్రీ, మాడపాటి హనుమంతరావు పంతులు గారు ౨౮-౪-౩౪ తేదీన యీవార్త పత్యేతరమని ప్రకటించిరి. అందుపైన" అవ్యక్తపు ఆలోచనలను పదేపదే పత్రికలలో ప్రకటించిన పట్టభ్రమని పలుకులపై ,,చీటీమాటికి నావాదోవా లనకూడదని" జెప్పినపాఠము మంచిదేగాని, తాబట్టిన కుందేటికి మూడేకాళ్లన్నట్టు" తనవార్తలోని అసత్యము తెలిసికొనసేరక, నామాటయే సత్యమని శ్రీహనుమంతరావుగారితో సవాలుచేస్తూ, అనుభవశాలినని పొగడుకొనుచు, అబద్ధపువార్తతో గలిపి వ్యక్తి పరక్క విమర్శనమునకుగడంగిన విలేఖరికి దావాయంటూ నోటీసిచ్చిన తరువాతనే తన ప్రకటనయొక్క బాధ్యతను తెలిసికొనగలిగెనని యీసలహాదారుడు యేల గమనింపలేక' ఆంధ్రపత్రిక ప్రకటనలతో సంబంధించిన ప్రశ్నలకు జవాబనర్హము. అటుగాక ప్రత్యేకముగా సాంఘికవిషయముల అనుమానములయొక్క నిజమును సామరస్యబుద్ధితో తెలిసికొనగోరువారు తెరచాటు బొమ్మలవలె ఆటలాడక, పేరుజెప్పి ప్రశ్నలడిగిన అవసరమైనచో అవ్యక్తములు గానివిషయములకు అనుమానినివృత్తి యగును గాని అనామధేయుల అతలో సమకూడజాలదని యీ ప్రకటనకర్తలు తలంపరైరి ఉర్దూపత్రికలు నన్నెంత నిందించినను లెక్కసేయక, గోలకొండపత్రికకు నోటీసిచ్చిన కారణము తెలిసికొనగోరుట యుక్తాయుక్తము, ఒకమతము వారికి మతేతరులపై అభిమానము అసాధారణము ఉర్దూపత్రికల ప్రకటనలు, వాటికి నాపైగల అనురాగమునుబట్టి అవార్తలను నమ్ముటకు తావుగలిగింపవు తల్లియొక్క బిడ్డల పరస్పర ద్వేషభావము. కొరవితో తలగోకికొనినట్లగును వ్యక్తిపరత్వ విమర్శనా ప్రకటనమున పేరు ప్రకటింపకపోవుటచే పత్రికాధిపతు లుత్తరవాదులుగారా? ఆవికవార్తను సొంతపత్రికయగు గోలకొండపత్రిక ,,తండ్రిపేరు తెలియని తనయునిరీతి" ఆంధ్రపత్రికనుండి యెరువుదెచ్చుకొని ప్రకటించెను. అందుపై నాస్తాఖండనము చేయవలెనని యీస్నేహితుని సలహా ప్రకారము అవార్త అసత్యమని నాచే చెప్పబడినట్లు, నాస్నేహితులు శ్రీ హనుమంతరావు పంతులుగారిచే ఖండింపబడినను" సత్య ప్రకటనమే సాకరత్వము, సాధర్మము, అనుచూ వ్యక్తి పరత్వవిమర్శనము ప్రకటించుటచే మతేతరుల పత్రికలకన్న హిందువులపత్రిక హిందువుడగు నాపై ప్రకటించుట నాపై అనవసర అనుమానములను గల్పించుటకు కారణము గాదా!" మాఫీ చేయవలెనను" సలహాదారుని సూచనప్రకారము ఇదివరలో పోనిమ్మని త్రోసిపుచ్చినను తిరిగి అవ్యక్తములగు ప్రకటనలను బూనుటచే నాకాలనే త్రోవనాక యింక యేపుష్పములతో పూజించి ఉద్యాపన చెప్పవలెనో యీనాహితుడు తెలిపిన బాగుండెడిది

మాలపురుషుని నా మకవాసమును నేవకరించినను నానామనత్వమును తెలుపుటకై నామనవామము ను ముందుగ సారకపరిచి నాయికళబ్రకున వెనకనే నుంచితిని గాని యీ చిద్విలాసపు సలహాదారి సాంఘిక విషయములలో వర్ణ్యాక నాయకునిజేసి మహాపురుషులతో సమన్వయము జేయుట విచారకరము. మాగాంధీగారు స్త్రీ అన్నను స్త్రీగా తలంచను గా [illegible] బ్రాహ్మణునిగా తలంపరు. గాని నేను [illegible] సేవానాయకుడను గాంధిగారిని బహిరంగముగా [illegible] తిరిగి సనాతనులజేరి హరిజనసేవను నిరసించి వారి [illegible] యత్నము చేయుచుంటినని యు, అసత్యము లతో [illegible] ప్రకటించినపుడు నిమర్శకుని పేరు తెలుపు [illegible] నాపై యుట్టి [illegible] గూఢ్యటలో గల బా[illegible] తెలియుచున్నది, [illegible] పుడే మ [illegible] నాయక [illegible] యీదేశములో కాస్తోనాస్తో ప్రజాహిత కార్యములను [illegible] ర్నాక [illegible] తలచి, [illegible] యుచు, [illegible] కు నాయుకులైనవారు లేదు కూడదని" వ్రాసిన బాగుండును [illegible] అవమానకరముగ బ్రతుకుట [illegible] తెలిసికొనజాలక ఎట్టి [illegible] దౌర్జన్యము చెప్పా ప్రకటనను, ప్రజాహిత కార్యములకై వదేశింపబడిన పత్రికా రచయితల ధైర్యము ఎంతయు ప్రశంసనీయము

ఈవిషయమున మాపెహాజీవారింటికి పదిసార్లు తిరిగినారనియు, జోషీ వకీలుగారితో ఆలోచన సల్పిరనియు గోరంతలు కొండంతలుగా గల్పించి వ్రాయుట మిక్కిలి చిన్నతనము. జోషీ వకీలు గారితో వేరువ్యవహారము లుండవా? హనుమంతరావు పంతులుగారితో మరియితర పనులు గలుగవా? ఆంధ్రనాయకుని గృహమునకు పలుమారులు తిరిగినారని వింతాస్వరూపముగ వెంచి పిలిగరపు నిపుణుడు ఆంధ్రనాయకుని గృహముకంటె యింకెట్టివారి గృహమునకు తిరుగుట మంచిదో యీ సలహాదారుడు తెలిపిన బాగుండును.

ఇందువలన పత్రికా విలేఖరులును పత్రికాధిపతులును తమ ప్రకటనలలోగల బాధ్యతను గ్రహించి పత్యేతరములను వార్తలకును అవ్యక్తపు విమర్శనలకును పంచు చేసుకొనకుండుటకై యీ సాహిత్యకారుడు తన సలహాను యుపయోగించిన బాగుండును.

వామన్ రామచంద్ర నాయక్

హైదరాబాదు 11—5—34

హైదరాబాదు బజారుధరలు

(కోడారపు లక్ష్మీనరసయ్య ఉస్మాన్ గంజ)

17—5—1934

గోధుమలు:-జెలాల్యమొదలుపల్లా1కి		రు12	8
బియ్యము:—దొడ్డువి	మొ	10	12
	వరకు	11	0
నానకరాంలు కొత్తవి	మొ	12	0
డిటో	పాతవి	14	0
,, క్రిచిసాంబారులు	కొత్తవి,,	12	0
డిటో	పాతవి	14	4
,, రామసాగరాలు	కొత్తవి	11	0
డిటో	పాతవి	11	12
కందులు	పెద్దవి	11	0
	చిన్నవి	10	0
కందిపప్పు	పెద్దది మొ	13	4
	వరకు	14	0
పచ్చపెసలు		8	12
పెసలపప్పు		14	0
నల్లపెసలు		6	0
మినుములు		8	0
మినప పప్పు		13	0
ఉలవలు		4	6
జొన్నలు		8	12
శిరిసెనగలు		11	8
పుప్పు		12	0
తప్పుడు		3	8
పత్తిగింజలు	మొ	6	8
అలచందలు		7	0
అనుములు		6	8
బటానాలు		7	8
బెల్లము		17	0
ఎఱ్ఱచక్కెర		16	0
	వరకు	17	0
వేరుసెనగ గింజలు	చిన్నవి మొ	9	4
పసుపు		14	0
	వరకు	14	0
మిరపకాయలు	మొదలు ,,	70	0
	వరకు ,,	80	0
చింతపండు	మొ	8	0
మెంతులు మంచివి 16 సేర్లకు		1	8
	వరకు	1	10
అల్లం 12 సేర్లకు	మొదలు	1	4
	వరకు	1	8
వేరుశెనగనూనె	శె 12 కి	2	6
నెయ్యి	శె 40కి	40	0
తెల్లగడ్డలు మొ	శె 12 కి	1	12
	వరకు	1	8
ఎఱ్ఱగడ్డలు పల్లా1కి	మొ	3	0
	వరకు	4	8
మద్రాసు చక్కెర	దొడ్డది	13	8
	వరకు	13	10
సెనగలు	మొ	11	
సెనగపప్పు	మొ	14	

బొంబాయి పనివాండ్ర సమ్మె ప్రబలమగుట

మే ౧౫ వ తేది నాటికి ౫౫ మిల్లుల మూత

బొంబాయిలో గుడ్డలమిల్లుల పనివాండ్ర సమ్మె అంతకంతకు ఎక్కువగుచున్నట్లున్నదే కాని తగ్గుచున్నట్లు లేదు. మే ౧౪ వ తేదినాడు మరి ౫ మిల్లులు మూయబడుటచే యిప్పుడు మొత్తము మీద ౧౫ మిల్లులు మాత్రమే తెరువబడియున్నవి. త్వరలో మిల్లుల యజమానులు సమ్మెకట్టిన పనివాండ్రను ఇకమీదట పనిలో చేర్చుకొనజాలమని ప్రకటింపవచ్చునని పనివాండ్రు అనుకొనుచున్నారు. చాలామిల్లులలో గుమాస్తాలకు జూను ౧ వ తేదినుండి వారిపని అవసరములేదని నోటీసులు అందజేయబడినవట. మిల్లుయజమానుల పక్షమున ప్రస్తుత పరిస్థితులను గూర్చి ఆలోచించుటకు సభ జరిగెను.

మే ౧౦ వ తేదినాడు బొంబాయి కార్పొరేషనువారు అకార్పొరేషను మేయరు బొంబాయి సర్కారువారిని అడిగి పనివాండ్రకును మిల్లు యజమానులకును సంధి కుదుర్చుటకు కొందరు పెద్దమనుష్యులను నియమించునట్లు కోరవలసినదని తీర్మానించియున్నారు. పనివాండ్రుకూడ జాయింటుసమ్మె కమిటీద్వారా బొంబాయి ప్రభుత్వమువారికి సమ్మెను ప్రేరేపించియుండిన తమ అవసరములను తెలిపియున్నారు. సంఖ్యకు ౨౦ అవసరములు పేర్కొనబడినవి. అందులో ముఖ్యమైన వేవనగా— (౧) కూలిని తగ్గించరాదు; ౧౯౩౩ జనవరిలోనుండిన కూలిని పునరుద్ధరింపవలెను. (౨) పగలు పని ౮ గంటలును రాత్రిపని ౭ గంటలును మాత్రమే ఉండవలెను. (౩) కార్మిక సంఘములకు లేనిపోని కష్టములు కల్పింపబడరాదు. (౪) పిల్లవాండ్రచే పనిచేయించరాదు, సమ్మెదారులను తిరిగి పనిలో చేర్చుకొనవలెను.

ఈసందర్భమున ప్రభుత్వమువారు మధ్యస్థముచేయుటకు చూచుకొనునట్లు కనపడదు. కారణమేమనగా వారిదివరకే బొంబాయిరాష్ట్రమందు వివిధములగు మిల్లుల పనివాండ్ర స్థితిగతులను విచారించుటకై ఒక కమిటీని ఏర్పరచియున్నారు. ఆకమిటివారు విచారణను అహమదాబాదులో ప్రారంభించినారు ఆవిచారణ పూర్తియై నివేదిక తమకుచేరునంతవరకు ప్రభుత్వమువారు వేచియుండగలరు అని తోచుచున్నది ఈలోగా సమ్మెకట్టిన పనివాండ్రు చాలమంది తమతమ ఇండ్లకు మూటలుగట్టుచున్నారు మే ౧౩ తేదినాటికిని ౧౪ వ తేదినాటికి మధ్య ౫౦౦ మందికంటె యెక్కువమంది నగరము వదలిరి.

పూర్వము జరిగినవిషయములు

గత శనివారమునుండి బొంబాయి మిల్లుపనివాండ్ర సమ్మె పరిస్థితులను గమనించినచో ముఖ్యముగా కనబడునది సమ్మె క్రమముగా ప్రబలమగుట మిల్లుయజమానులు సమ్మెదారులచే తిరిగి పనికి అకర్షించుటకుగాను చేసిన ప్రబోధ ప్రచారములు విఫలములయ్యెను యజమానులు పనివాండ్రవద్దకు సరుక్షముగా పోవాలనో మ్యునిసిపల్ మ్యుటేరణముచేతనో విమానములలో ఆకసమునుండి సమ్మెకట్టినవారిని పనిలో చేరవలసినదని హెచ్చరించుచు కరపత్రములను పనివాండ్రు ఉండుచోట్లను జారవిడచిరి. అవిశ్రమముగా గతవారములో రెండుపర్యాయములు జరిగినది మే ౭ వ తేదినాడొకసారి మరి తిరిగి మే ౯ వ తేదినాడొకసారియు నిట్లు చేయబడెను. పనివాండ్రు ఆకరపత్రములను దీసికొని తాము యు సభలలో వాటిని నిప్పంటించి తగులబెట్టి తమసమ్మె దృఢనిశ్చయముతోనే సాగింపబడుచున్నదిగాని ప్రదర్శనార్థము కాదని సూచించిరి

సాధారణముగా ప్రతిరోజును సమ్మెదారుల ఊరేగింపులును సభలును జరుగుచుండెను. సమ్మెదారులు మిల్లులలో ఇతరులను పనిచేయనీయకుండ పికెటింగును ప్రతిరోజును చేయుచుండిరి ముఖ్యముగా ఈసందర్భములలోనే గలభాలు జరుగుచుండెను పోలీసువారి సహాయమును మిల్లు యజమానులు పొందవలెనని వచ్చుచుండెను సమ్మెదారులకును వారి స్థానములలో క్రొత్తగాచేయుచున్నవారికిని మే ౮ వ తేదినాడు ఉదయము సంఘర్షణ జరుగుటచే వారి కొట్లాటలలో ఇతరులుకూడ నవసరముగా గాయపడవలసివచ్చెను క్రొత్తగా పనిలో చేరినవారిపై కాల్పులు జరుపుచుండుట సామాన్యమైనది

పోలీసువారు ప్రతి సంఘర్షణలోను లాఠీలను ప్రయోగించి గుంపులను చెదరగొట్టుచుండిరి ఈ సందర్భములలో మొట్టమొదట నాయకులనుమాత్రము అరెస్టు చేయుట తప్పకుండెను మిగిలినవారికి లాఠీదెబ్బలు అరెస్టు చేయబడినవారిపై విశ్వాసముతో పనిచేయువారిని బెదరించుచున్నారనియో లేక రాళ్లురువ్వుట మొదలగు పోకిరితనము చేసిరనియో లేక ప్రభుత్వాజ్ఞలకు విరుద్ధముగా ఊరేగింపులు సభలు చేసిరనియో ఫిర్యాదులు చేయబడినవి పలువురు కార్మిక నాయకులు విచారణలో నున్నారు.

నాగపూరులోను, అహమ్మదాబాదులోను గుడ్డల మిల్లుల పనివాండ్రు సమ్మెచేయుచున్నారు నాగపూరులో సమ్మె తీవ్రముగానే, స్థిరముగానే యున్నది షోలాపూరులో సమ్మె చివరకుపోయినదనవచ్చును

కలకత్తా మేయరు ఎన్నిక రద్దు

బెంగాలు ప్రభుత్వమువారి ఉత్తరువు

డార్జిలింగు, మే ౧౨ —

ఏప్రిల్ ౧౦ తారీఖున జరిగిన కలకత్తా కార్పొరేషను సభలో ఏ. కే. ఫజల్‌హక్కుగారు మేయరుగాను, ఎస్. సి. ఘోషుగారు డెప్యూటీ మేయరుగాను ఎన్నుకొనబడియుండిరి ఈఎన్నిక క్రమముకాదని చెప్పుచు బెంగాలు ప్రభుత్వమువారు ఉత్తరువుచేసిరి ప్రభుత్వ నియోజిత సభ్యులను అధ్యక్షుడు వోటు చేయనివ్వకపోవుట చట్టమునకు విరుద్ధమని ప్రభుత్వమువారు తలచుచున్నారు. ఏప్రిలు ౧౦ తారీఖు సభ మాత్రమేగాక తరువాత కార్యక్రమముకూడ రద్దుచేయబడినట్లు ఉత్తరువులు గావింపబడినవి క్రొత్తఎన్నికలు జరుపుటకు చీఫ్ ఎగ్జిక్యూటివు ఆఫీసరు క్రొత్త సభను సమావేశ పరుపవలసియున్నది ఏప్రిల్ ౨౧ తారీఖున రాజభక్తి ప్రమాణములను గైకొనిన ప్రభుత్వ నియోజిత సభ్యులు క్రొత్తగా సమావేశపరుపబడు సభలో తిరిగి రాజభక్తి ప్రమాణములను గైకొనిన ప్రభుత్వ నియోజిత సభ్యులు క్రొత్తగా సమావేశ పరుపబడు సభలో తిరిగి రాజభక్తి ప్రమాణములను గైకొనవలసియుండును. ప్రభుత్వమువారి ఉత్తరువు న్యాయసమ్మతము గాదని హైకోర్టులో దావా చేయబడవచ్చును.

సి. సి. బిశ్వాస్ మరి ౧౦ మంది ప్రభుత్వనియోజిత సభ్యులపై షంషుద్దీన్ అహమ్మదుగారు పెట్టిన ఇంజక్షను దరఖాస్తు మే ౧౨ నాటి హైకోర్టులో నాల్గవసారి నిరాకరింపబడెను న్యాయమూర్తి రాయ్‌గారి ఉత్తరువుకు వ్యతిరేకముగా చేయబడిన అపీలులును వినుటకు పార్టీల సమ్మతిపై న్యాయమూర్తులు మే ౨౧ తారీఖు నిర్ణయించిరి ఏప్రిల్ ౧౦ తారీఖున జరిగిన మేయరు ఎన్నికలు అక్రమమని విశ్వాస్‌గారు ప్రతివాదించుచున్న తీర్మానములో పాల్గొనవని నియోజితసభ్యులు కోరబడిరి నిష్ఫలమౌనని దరఖాస్తుదారుడు కోరెను వారట్లు చేసుచో తానుగూడ ఆటంకపరచబడిరి నిర్దోషనియు వచెప్పెను. కాని న్యాయమూర్తులు దరఖాస్తుదారుని ప్రార్థనను నిరాకరించిరి.

అఖిలభారత కాంగ్రెసు కమిటీసభ

ఏర్పాట్లు చురుకుగా జరుగుచుండుట

అఖిలభారత కాంగ్రెసుకమిటీ సమావేశమునకై పాట్నాలో ఏర్పాటులు చురుకుగాజరుగుచున్నవి. నాయకులు వరుసగా దిగుచున్నారు సుమారు ౧౫౦ మంది వివిధరాష్ట్రకాంగ్రెసు సంఘముల ప్రతినిధులు రావచ్చునని అనుకొనుచున్నారు.

కాంగ్రెసువారిలో స్వరాజ్యపక్షము విషయమై వివిధాభిప్రాయములుగలవు. సోషలిస్టులు స్వరాజ్యపక్షము వారేర్పరచుకొన్న విధానములో సోషలిజం రాజ్యములోనుండు ధనము అందరికిని సమానముగా పంచబడవలెను అని యిట్టి సామ్యసిద్ధాంతము నవలంబించువారు] కార్యక్రమమునకు తావులేదని అసంతృప్తులై యున్నారు వీరు అఖిలభారత కాంగ్రెసు కమిటీసభ జరుగునపుడే పాట్నాలో కాంగ్రెసుసోషలిస్టులసభను ఒకదానిని జరుపనిశ్చయించినారు! డాక్టరు అన్సారి, సరోజినిదేవి మొదలగువారికి సదరుసభకు హాజరగుటకై ఆహ్వానము లందజేయబడినవి.

సోషలిస్టులు ఆక్షేపణ ఇటులుండ బొంబాయిలో సరోజినిదేవి, నారిమన్ మొదలగు కాంగ్రెసువాదులును, ఇట్లే సంయుక్తరాష్ట్రములకాంగ్రెసువారును, పంజాబుకాంగ్రెసువారును, భారతజాతీయ కాంగ్రెసు సమావేశము జరుగవలెననియు, అఖిలభారత కాంగ్రెసు కమిటీకి నిర్ణయాధికారములేదనియు పట్టుబట్టియున్నారు మాలవ్యాగారుకూడ జాతీయకాంగ్రెసు సమావేశము జరుగవలె ననుచున్నారు. కొందరుకాంగ్రెసునాయకులు [డాక్టరు అన్సారి బి. సి. రాయ్ మొదలగు స్వరాజ్యపక్షమువారు] రాంచీ తీర్మానములను అఖిలభారతకాంగ్రెసు కమిటీవారు ఆమోదించిన చాలుననుచున్నారు గాంధి మహాత్ముడుకూడ ఈ అభిప్రాయమునకు అభ్యంతరము చెపట్టలేదు ఇంతకొంతమంది స్వరాజ్యపక్షము తరఫున వాదించువారు నిజములో భారతజాతీయ కాంగ్రెసువారే శాసనసభల బహిష్కారమును తీసివేయుటకు అర్హులని ఒప్పుకొనుచు, ప్రస్తుతము ఉండు అసాధారణ పరిస్థితులలో కాంగ్రెసును సమావేశపరచుటకు చాలా ఆలస్యమగుననియు ఈలోగానే యెన్నికలు జరుగును కావున యెన్నికలకాలము వచ్చునప్పటికి సరిగా సర్వమును సిద్ధముజేసికొన వలసియుండుననియు, కాబట్టి అఖిలభారత కాంగ్రెసుకమిటీ సమావేశములో నేవని నేరవేర్చుకొనుట యుక్తాయుక్తమనియు తలచుచున్నారు

ఆంధ్ర యువతికి కలకత్తా స్కాలరుషిప్పు

కలకత్తా, మే ౧౨—

బెంగాలులో నివాసమేర్పరచుకొన్న ఆంధ్ర యువతికి కలకత్తా విశ్వవిద్యాలయమువారు ఘోషు ట్రావెలింగు స్కాలర్‌షిప్పునొసగిరి ఈతని పేరు కుంతలారావు గారు ఈమె ఈస్కాలర్‌షిప్పు స్త్రీకొబ్బుట కిదియే మొదటిపర్యాయము విదేశములందు సంచారముచేసి వీరుయ్యా శాస్త్రమైనను ఇతర దేశములలో నెట్లు గఱపబడుచున్నదో సమగ్రముగ వివరించినవారికీస్కాలరుషిప్పొసగబడును సి వి రామనుగారే స్కాలరుషిప్పును పొందియుండిరి.

విప్లవోద్యమ ప్రాబల్యము

౧౯౩౩ వ సంవత్సరములో 192 బాంబులు స్వాధీనపరచుకొనబడెను అరాజులు వ్రాసిన వ్యాసములు 7 స్వాధీనపరచుకొనబడెను 1931 కంటె యెట్లయినను ఆరాజకోద్యమము తగ్గినదనియే చెప్పవలెను రసాయనిక పరిశోధనల ఫలితముగా చాల జాగ్రత్తగా మందులెనని తేలుచున్నదని పంజాబు ప్రభుత్వము వారు కెమికల్ ఎగ్జామినర్ డిపార్టుమెంటు వారికి పంపిన యుత్తరువులలో కలదు

జయపూరులో మరంతము సందర్భమున అరెస్టులుజరిగి ముద్దాయిలకు సంబంధించినవారిని మరిముగ్గురు యువకుల నరెస్టుచేసిరి జయదేవపూరు గ్రంథాలయమును పోలీసులు సోదాచేసిరి ఢక్కాలో జయదేవపూరు విద్యార్థి నరెస్టుచేసిరి

పోలీసువారు కలకత్తాలో చాలయిండ్లు సోదాచేసి భుజంగమోహన సేనాపురోహిత నారాయణసేన అను నిద్దరు బెంగాలీ యువకుల నరెస్టుచేసిరి

డార్జిలింగులో చాకధనకీలో అనేకయిండ్లు సోదాచేయబడెను 4 గురు బెంగాలీ యువకులను స్టేషనుకు తీసికొనిపోయి వాజ్మూలములను తీసికొని వదలివేసిరి

6 వ తేది ఇచ్చటజరిగిన బాంబుకేసు సందర్భమున మరిముగ్గురి నరెస్టుజేసిరి. మొత్తము అరెస్టుచేయబడినవారిసంఖ్య ఇద్దరినిచ్చేటి మేజిస్ట్రేటు తరుఫ హైకివాండములోనుండిరి వారిక్రొ కోర్టులో వాజ్మూలములను దాఖలు చేసిరని తెలియుచున్నవి

బోగ్రాలో ఇండ్లసోదాలు జరిగి ఒక బ్రాహ్మణుడు కొంతమంది యువకులు ఓక విధవరాలును స్టేషనుకు కొనిపోబడిరి 5 గురివద్ద వాజ్మూలము పుచ్చుకొన్న తరువాత వందరిని వదలివేసిరి.

దగత్‌సింగు కేసులో అప్రూవరులుగా పనిచేసిన బ్రహ్మదత్తు, రామశరణ దాసుగార్లకు 2 ఏండ్లు కఠినశిక్ష విధించబడెను అప్రూవరులుగా సాక్ష్యము చెప్పుట బాధించుటవలన చెప్పవలసి వచ్చెననియు, బుద్ధిపూర్వకముగా చెప్పలేదనియు కోర్టులోచెప్పిరి మేజిస్ట్రేటు అప్రమాణము కొరకై వీరికి 2 సం॥లు కఠినశిక్ష విధించెను సెషన్సుకోర్టువారు శిక్షను 18 నెలలకు తగ్గించిరి హైకోర్టువారు శిక్షను 6 నెలలకు తగ్గించి బి క్లాసు స్వీకారము చేసిరి చీఫ్‌జస్టిసుగారేయీ కేసును విచారించిరి

చిట్టగాంగులో పోలీసువారు మే ౯ వ నాటి సాయంకాలము డాక్టరు పలినాక్ష గారి డిస్పెన్సరీని సోదాచేసిరి ... నగరములో సూమిగోపాల ... కనుగొనిరి. డాక్టరు ... రాజకీయ ... పోలీసువారు అరెస్టుచేసిరి

మిడ్నాపూరులో మే ౧౦ నాడు 17 ... పోలీసువారు 7 గురు యువకులను ... ఇరువది ... సంచరించి రాజషాహీ జైలుకు పంపిరి

బెల్గాం ... కోటాలు దొరికెనవి

ఉత్తర కలకత్తాలో మే ౧౦ నాడు స్పెషల్‌బ్రాంచి పోలీసువారు 6 ఇండ్లను సోదాచేసి విప్లవాద్యోగము సంబంధమునకు సంబంధించిన గ్రంథములను స్వాధీనపరచుకొనిరి నలుగురు యువకులను తమ కార్యాలయమునకు తీసుకొని వెళ్లిరి.

శివపూరు బాంబు మరంతము సందర్భమున అరెస్టుచేయబడిన యువకులలో ఒకని వాజ్మూలమునునుసరించి మే౧౦ నాడు పోలీసుస్టేషను చేయుచున్న చెరువులో వెదకగా అరెస్టు చేయబడిన యువకులు ప్రయోగించిన బాంబులమూడిటి 6 బాంబులు దొరికెను.

షద్దకండ్ల బాలన్న అనునతడు లైసెన్సు లేకుండ తన వద్ద దట్టించిన తుపాకి సంపుకొనెనని తేబడిన కేసులో మే ౯ వ తేదిని జాయింటు మేజిస్ట్రేటు ముద్దాయికి 6 నెలలు కఠినశిక్ష వేసెను

ఒక కాంగ్రెసు వలంటీరును అరెస్టుచేయుట

తన అనుమతిలేకుండ అహమదాబాదు జిల్లాలోనికి రాకూడదని నియమ జిల్లా మేజస్ట్రేటుచేసిన ఉత్తరువుల నుల్లంఘించి నిన్న అహమదాబాదుకు వచ్చినందులకు ఒక కాంగ్రెసు వలంటీరును పోలీసువారు అరెస్టుచేసిరి.

ఆయుధ విసర్జనము

ఆయుధవిసర్జన సభను మే౨౯ తేది నిషంపుటకు హెండర్సనుగారును బర్తోగారును అంగీకరించిరి. అయుధ విసర్జన సలహా సంఘమువారు ౨౮ తేదీని ముందుగా సమావేశమగుదురు. హెండర్సను గారు లండనుకు బయలుదేరిరి ఆయుధ విసర్జనసభ ఏమగునదీ అతడు తెలుపక మౌనమును వహించెను కాని నిరాశజెంద నక్కరలేదని అయనయభిప్రాయము, వచ్చేవారము జనీవాలో ఈడెనుబర్తోగార్ల సంభాషణలచే కొంతలాభము కలుగవచ్చునని రవంతఆశ ; కన్పించుచున్నదను చున్నారు కాని ఫ్రాంసు పట్టుదలగా కోరుచున్న అభయములను ఈడెనుగా రీయగలరాయను శంక లేర్పడుచున్నవి

వాన్‌రిబ్బన్ ట్రాపుగారి ప్రకటనము

అన్నిజాతులవారును, ప్రతివ్యక్తియు సహకారముతో ప్రవర్తించిరేని త్వరలోనే ఆయుధవిసర్జన ఒడంబడిక కుదరగలదనియు, దుస్సాధ్యమగు భిన్నాభిప్రాయములు లేవనియు హిట్లరుగారికి ప్రత్యేకముగ సలహా నిచ్చు వాన్‌రిబ్బన్‌ట్రాపుగారు తెలియచేసిరి. ఆయుధవిసర్జనసమస్య తృప్తికరముగ పరిష్కారము కావలెనను సంకల్పముతో బ్రిటిష్‌ప్రభుత్వాభిప్రాయములను తెలిసికొనుటకు వచ్చితిననని రిబ్బన్‌ట్రాపుగారు విలేకరితో నేడు తెలియచేసెను జర్మను ప్రభుత్వమువారి హామీలలో మార్పెద్దియు లేదనియు అనగా జర్మనులుతమ కోర్కెలను మార్చుకొనలేదనియు బ్రిటిషు ఆయుధ విసర్జన సూచనలను చర్చించుటకు నిరాకరించిరన్నమాట అబద్ధమనియు ఇతడు తెలియచేసెను

సంస్థానప్రజలహక్కులను చెడగొట్టరాదు

సంస్థానములలో బ్రిటిషువారంట్ల అమలువిధము

మైసూరు హైకోర్టువారి అభిప్రాయము

మైసూరు హైకోర్టువారు మే ౧౧ వ తేదివాడు మైసూరు సంస్థాన ప్రజల హక్కులనుగూర్చి ఒక బ్రిటిషు వారంటును మైసూరులో ఒకరికి అందజేయు విషయమును చర్చించు సందర్భములో, తమ అభిప్రాయము నీయవలసివచ్చెను.

యస్. కే వెంకటరంగయ్యగారు మైసూరులో మంచి పలుకుబడిగల ఒక అడ్వొకేటు. ఆయన వ్రుదాకు మోటారు బండ్లపన్ను చట్టముప్రకారము చెల్లించవలసిన పన్ను చెల్లించలేదని తిరుపతి సబ్ మేజిస్ట్రేటు ఆమానతుపై నేరస్థుని వదలుటకు అవకాశముగల వారంటును ఆఅడ్వొకేటుకు అందజేయుటకై పంపెను. వారంటు క్రిమినల్ ప్రొసీజర్ కోడు ననుసరించి మరియొక ప్రభుత్వమువారిచే పంపబడినదనియు, ఆక్రిమినల్ ప్రొసీజరుకోడు మైసూరులో అమలులో లేదనియు, అందువల్ల ఆవారంటును మైసూరులో అమలుపరచుట చట్టమునకు విరుద్ధమనియు అయ్యంగారు వాదించెను.

హైకోర్టు న్యాయమూర్తులు తీర్పులో తమఅభిప్రాయము నిట్లు వెల్లడించిరి —

"౧౯౩౭ సంవత్సరపు నోటిఫికేషను తర్వాత భారత సంస్థానములయొక్కయు సార్వభౌముని ప్రాతినిధ్యముయొక్కయు పరస్పర సంబంధములలో స్పష్టమైన మార్పు సంభవించినది స్పష్టమే. ఇండియాలో క్రొత్త పరిపాలన పద్ధతి స్థాపింపనున్నప్పుడు, సర్వసమత్వమును న్యాయమును ఏమాత్రము అవదాటకుండు పద్ధతిపై ఫెడరల్ రాజ్యాంగవిధానమునుగూర్చి సంప్రదింపులు జరుగుచున్నప్పుడు బ్రిటిషు యిండియాలో మేజస్ట్రేటులు నోటిఫికేషను హెచ్చరికలను, షరతులను, సంధులను మైసూరు సంస్థానప్రజల మూల హక్కులకు భంగకరమగునట్లు వ్యాఖ్యానము చేయుటకు అవకాశము లేదు

నవీన పరిస్థితులును, ఇప్పటి రాజకీయ వాతావరణమును వారిఅభిప్రాయములో మార్పును అవసరముచేసినవి గాను న్నవి ౧౯౩౭ నాటి సంవత్సరపు నోటిఫికేషను ప్రస్తుతప్రశ్నకు సమన్వయముకాదనియు మైసూరు ప్రజలలో చేరిన యస్. కే వెంకటరంగయ్యంగారిని అరెస్టుచేయుటకైన వారెంటును మైసూరులో అమలుపరుచరాదనియు మా స్థిరమైన అభిప్రాయము"

రేవాలో భూమిశిస్తు సగము

రేవా సంస్థానప్రజలకు ప్రస్తుత ఆర్థిక దుస్థితినుండి సంరక్షణము నిచ్చుటకై ఆసంస్థానపు సీనియరు మహారాణిగారును, ఆనందఘుర్ అధిపతియు రానున్న జూను ౧౫ తారీఖులోగా భూమిశిస్తులను చెల్లించు వ్యవసాయదారులకు ఈసంవత్సరపు భూమిశిస్తులో రూపాయకు ౮ అణాలవంతున మాఫీని అనుగ్రహించినారు.

సంస్థానములో దిక్కులేని పిల్లల సంరక్షణార్థము ధనమొసంగి రేవామహారాజాగారు రూ ౧౦౦౦ ల విరాళము నొసగినారు.

రాజఘురు మాఫీలు

రాజఘురు సంస్థానముయొక్క రాజాసాహెబుగారు ఈసంవత్సరముకూడ భూమిశిస్తులో రూపాయకు ౩ అణాలవంతున మాఫీనొసంగినారు ఈవిధముగా ఇన్ని సంవత్సరముల కును కలిపి మొత్తముమీద రూపాయకు ౫ అణాలు మాఫీ యివ్వబడినది.

రాజఘుర్ సంస్థాన ప్రధాన నగరములో మంచినీటి సౌకర్యము లేర్పరచుచున్నారు. ఈఏర్పాటు పూర్తియైపిమ్మట కలరా మరల కలయొత్తకుండ పోవునని తలంచుచున్నారు.

ధాన్యములతో శిస్తు

౧౯౧౯—౧౯౦౦ సంవత్సరము మొదలుకొని కరువు కాలములో అంతటను పంటలు తక్కువైనపుడును, మరియొక విధముగా రైతుల నగదు ఆదాయము తక్కువైనపుడును అద్వీపమునందు వివిధ సంస్థానముల ప్రభుత్వములు నగదు రూపముగానే భూమిశిస్తులను వసూలుచేయుచుండుటవలన రైతులు చాలామంది దివాలాతీసినారు సంస్థానముల భూమ్యాదాయము తగ్గినది ఆనేకులు రైతులు తండ్రులతాతల కాలమునుండి సేద్యముచేయుచున్న భూములను వదలిపెట్టుచున్నారు ఇదంతయుచూచి వాడియా సంస్థాన ప్రభువుగారు తమసంస్థానములో ౧౯౧౭—౧౯లో నగదు శిస్తు పద్ధతి ప్రారంభించుటకు మునుపుండినట్లు ధాన్యరూపముగా శిస్తు చెల్లించవచ్చునని ఆజ్ఞచేసినారు.

ధ్రంగధ్రప్రజల కష్టములు

ధ్రంగధ్ర సంస్థానములో అనేకులకు సర్కారు ఉద్యోగములనుండి చాలించుకొన్నవారికి పెన్షనులు చాలీచాలక యున్నవట అసంస్థానప్రజలు యింకను అనేక కష్టము లనుభవించుచున్నారట వీటిని ప్రజలందరి దృష్టికి దెచ్చుటకై ధ్రంగధ్ర ప్రజా మహాసభవారు అహమదాబాదులో ధ్రంగధ్ర ప్రజల మహాసభ నొకదానిని జరుప నిశ్చయించిరి.

ధ్రంగధ్ర సంస్థానములో అధికారులు ధ్రంగధ్ర ప్రజాకీయ మహామండలముయొక్క హెచ్చరికలనుగూడ నిర్లక్ష్యముచేయుచు దుష్పరిపాలనను అంతమొందించుటకే చర్యయు తీసుకొనుటలేదు. కాబట్టి అసంస్థానమెలలన తీర్పుటకై నిష్పక్షపాతియైన విచారణకమిటీ నొకదానిని, సంస్థాన పరిపాలన భారమంతయు వహించుట కొకరినేర్పాటు చేయవలసినదని ధ్రంగధ్రప్రజాకీయ మహామండలివారు ఈమధ్యనే తీర్మానము చేసినారు వారుమరియొక తీర్మానము సంస్థానప్రజల రక్షణముగూర్చి చింతింపనైన చింతింపలేదని శాసనము మంచిదిగాదని దూషించుచున్నది ప్రజాకీయ మహామండలివారు ధ్రంగధ్రరాజ్య పరిషత్ప్రథమ సమావేశమును బొంబాయిలో జరుపునట్లును అమృతలాల్ డి. సేటుగారు దానికధ్యక్షులుగా నుండునట్లునుగూడ తీర్మానింపబడెను.

సుల్తానుపూరు మొహరంకాల్పులు

మొహరంసందర్భమున కపుర్తల సంస్థానములో సుల్తానుపూరలో మహమ్మదీయులు ప్రభుత్వాజ్ఞను ధిక్కరించి గలభాచేయుటచే పోలీసువారా మహమ్మదీయులపై తుపాకులగుండ్లను ప్రయోగింపవలసివచ్చెను. అట్లు ప్రయోగించిన పోలీసుఅధికారులను నిష్పక్షపాతమైన విచారణపూర్తియగు వరకు వారి వుద్యోగములనుండి తీసివేయ వలసినదనియు యిండియా ప్రభుత్వమువారుగూడా యిందులో జోక్యము కల్పించుకొని తుపాకిగుండ్లచే మరణించినవారి బంధువులకు నష్టపరిహారము కపుర్తల సంస్థానముచే నిప్పింపవలసిన దనియు పంజాబుప్రాంత మహమ్మదీయులు ఘోష పెట్టుచున్నారు

సంస్థానప్రభుత్వమువారు తుపాకులతో కాల్పుట అవసరమైనదా లేదా అనువిషయమున విచారణ నేర్పరచుటకూడ బ్రిటిషుయిండియాలో పంజాబు మొదలగు ప్రాంతములందలి మహమ్మదీయుల అందోళనవలననే అనితోచుచున్నది సంస్థాన ప్రభుత్వమువా రేర్పరచిన వారుమాత్రమే విచారణ జరుపుటవలన తగినంతన్యాయము జరుగదని కాబోలు సంస్థాన ప్రధానమంత్రిగారు బ్రిటిషుయిండియా ప్రభుత్వ రాజకీయ

సంస్థానవార్తలు

బరోడా

పార్కులకై బరోడా మునిసిపాలిటీకి ద్రవ్యసహాయము

ప్రజలు ఉపయోగించుటకై పబ్లికు విహారస్థలములు, ... ముల గ్యాలరీలు, మరియు నిట్టివేయగు ఇతరసంస్థలు మునిసిపాలిటీవారు పోషించదగినవని బరోడా మహారాజాగారు ... గావించినారు. తదనుసారముగా ప్రజల ఉపయోగార్థమై విహారస్థలములను, తోటలను పోషించుటకై బరోడానగర మునిసిపాలిటీకి సంవత్సరము ౧కి రూ ౨౦౦౦౦ ల వంతున మంజూరి చేయబడినది ఈమొత్తము మాత్రమే చాలదు కాబట్టి మిగత ఖర్చును ఏవిధముగ సంపాదించవలెనా యని బరోడా మునిసిపల్ కార్పొరేషను సభ్యులు ఆలోచించుచున్నారు

విద్యార్థి వసతిగృహములు

బరోడాలో రానున్న జూను ౧ వ తారీఖునుండి బరోడాజిల్లా హరిజనసేవక సంఘమువారు హరిజనవిద్యార్థి వసతిగృహము నొకదానిని నిర్వహించెదరు

మెహసన్నా జిల్లా విద్యాసంఘమువారు త్వరలో మెహసన్నాలో ధారార్థా విద్యార్థుల ఉపయోగార్థమై వసతిగృహము నొకదానిని నిర్వహించదలచియున్నారు

పల్లెలలో ప్రబోధము

శ్రీయుత అబ్బాస్ త్యాబ్జిగారును బరోడా ప్రజామండలముయొక్క ఇతరప్రచారకులును మే ౧౧ వాడు మంగ్రోలు తాలూకాలో ప్రచారము ప్రారంభింతురు. మే ౧౫ వా వెలాచుకోలంబ నగరమునకు పోయెదరు.

బరోడా మహారాజుగారి డైమండుజూబిలీ

బరోడా మహారాజాగారి డైమండు జూబిలీ ఘనముగ జరుపుటకై ప్రయత్నములు జరుగుచున్నవి.

మే ౧౫ బరోడాలో అనేక స్థలములలో శివాజీ జయంత్యోత్సవము జరుగును మే ౧౫ వ రోజున బరోడా సేన కమాండింగ్ ఆఫీసరగు జనరల్ నానాసాహెబు షిండేగారి అధ్యక్షతన శివాజీ ప్రశంస జరుగగలదు

గాంధి మహాత్ముడు బరోడా హరిజనసంఘ ప్రార్థన స్వీకరించి బరోడాకు పోవుటకు అంగీకరించినాడు. అందుకు మహాత్మునికి ఘనమయిన స్వాగతమిచ్చుటకై ఏర్పాట్లు ఘనముగా చేయబడుచున్నవి హరిజననిధికి ద్రవ్యమున్ను వసూలు చేయబడుచున్నది.

బరోడాలో మెదడు-వెన్నెముక జ్వరము

బరోడా సంస్థానములో అధికారులు ఎంత శ్రద్ధ తీసికొనుచున్నను మెదడు వెన్నెముక జ్వరము ఎక్కువగానే యుండును మెహసన్నా జిల్లాలో పాఠశాలలు మే ౧౫ నుండి మూతవేయబడుటకు బదులు మే ౧౫ వ తేదినుండియే మూయబడినవి ఆజిల్లాలో తక్కినచోట్లకన్న ఈ వ్యాధి ఎక్కువగానుండు మెహసన్నా, విస్నగరు, పటన్, చానాస్మా పట్టణములలో వాన తేదికి ౫రోజులకుముందే పాఠశాలలు మూయబడినవి

లవణప్రసాదు విచారణ ౮ వరోజు

లవణప్రసాదుయొక్క విచారణలో ౮ వ రోజునాడు బొంబాయి పత్రికయగు "నవభారత్" లో ప్రకటింపబడియుండిన లవణప్రసాదుగారివ్యాసము నిర్లక్ష్యభావముతో వ్రాయబడినదనియు అసత్యపూరితమనియు రుజువుచేయుటకు పంచాయితీలవారికి శిక్షేదారుగారి సాక్ష్యము గైకొనబడెను.

మేజిస్ట్రేటుగారు అంతట లవణప్రసాదుపై భరత శిక్షాస్మృతి దఫా ౫౦౫ లో నిర్వచింపబడిన నేరమును మోపిరి లవణప్రసాదు తాను నేరస్థుడను గానని చెప్పెను. తనపక్షమున సాక్షులను పిలిపించుకొనుటకుగూడ నిరాకరించెను.

శాఖనుండి విచారణకమిటీకి ఒకరిని నియమించ వలసినదని కోరినారు ఇండియాప్రభుత్వమువారా కోర్కెను తీర్చినారు. ప్రధానమంత్రిగారు స్వయముగా విచారణ చేయుటకు బూనుకొనినారు యీలోగా గాయపడి ఆసుపత్రిలోనుండు వారిని వారుస్వయముగా పోయివిచారించుచున్నారు

మొన్న మొహరం రోజులలో కపుర్తల సంస్థానంలో సుల్తానుపురములో జరిగిన కలహాలలో పోలీసువారు కాల్పవలసివచ్చుటచే ౨౨ మంది మరణించిరి ౩౦మందికి గాయములయ్యెను ముసల్మానులపై కాల్పులు ప్రయోగింపబడెను సంస్థానములో ఇతరచోట్లలో కలహా జరుగవచ్చునని భయముతో సంస్థానములో అవసరమైన చోట్లలోనెల్ల సైనికులు జాగ్రత్తగా శాంతిని కాపాడుచుండుటకై నియమింప బడినారు.

తీసివేసిన ఉద్యోగిని మరల నియమించుట

కపుర్తల సంస్థానములో ఫగ్వారాలో శాంతముగానున్న హిందువులు, సిక్కులు కలిసిన ఒకగుంపుపై శాసనమునకు విరుద్ధముగా లాఠీదెబ్బలను ప్రయోగించినందుకై కొంతకాలముక్రింద ఉద్యోగమునుండి తాత్కాలికముగా తొలగింపబడిన ఫగ్వారాపోలీసు ఇన్స్పెక్టరు తిరిగి తన పూర్వస్థానములో నియమింపబడినాడు.

మైసూరు

క్రొత్త రైలు లైను

షిమోగానుండి ఆనందపురమునకు వేయబడిన రైలు లైనుపై మే ౧౧ నుండి రైలుబండ్లు నడుచుటకు ప్రారంభమయ్యెను. ఈ రైలుమార్గమువలన మైసూరునుండి జెరుసప్పకు రోడ్డుమీదపోవుటకంటె ౧౫ మయిళ్లు తక్కువదైనది

భావనగరు ప్రభువుకు ఎండకాల విశ్రాంతి

ఘనతవహించిన భావనగరు మహారాజుగారు ఎండకాలమును భావనగరు సంస్థానములోనే సముద్రతీరపు రేవగు తలాజా మహాలులో చల్లగాగడుప నిశ్చయించిరి

మైసూరు ప్లాంటర్ల మీటి

మైసూరులో వ్యవసాయదారుల కష్టనివారణ శాసనమును వెంటనే రద్దుచేయవలసినదనియు కాఫీతోటల యజమానులనుండి కాఫీపై వసూలుచేయబడుచున్న పన్నును తీసివేయవలెననియు, కూలి తగ్గించవలయుననియు మైసూరు ప్లాంటర్ల మహాసభవారు తీర్మానించిరి చిక్మగలూరులో జరిపిన ఈ మహాసభకు రాష్ట్రమందలి వివిధప్రాంతములనుండి జనులనేకులు వచ్చిరి

గ్వాలియరు పోలీసులకు బందిపోటుదొంగల దెబ్బలు

గ్వాలియరు సంస్థానములో పన్నలాలు అనునతనిని ఆతని సేవకుని ఒకనిని బందిపోటుదొంగలు ఎత్తుకొనిపోయి తామడిగినంత ధనమిచ్చిననేగాని వారిని విడుదలచేయమని ఆదొంగలు పన్నలాలు బంధువులకు తెలిపిరట గ్వాలియరు సంస్థాన పోలీసులు ఆదొంగలకై విచారించి విచారించి తుదకొక అడవిలో నున్నట్లు తెలిసికొని, వెంటనే ఆదొంగలను పట్టుకొనుటకు కొందరు పోలీసులు అస్థలమునకు పోయిరి అక్కడ అనుమానింపబడిన [illegible] మునిరి వెంటనే పోలీసులపై తుపాకులగుండ్లు ప్రేలెను ఒక పోలీసుజవాను మరణించెను పోలీసువారు వెంటనే [illegible] అసంఖ్యాక పోలీసువారిసంఖ్య [illegible] యుండుటచేతను పోలీసులవద్ద దొంగలవద్దనున్నంత ఆయుధ [illegible] పోలీసువారు [illegible] దొంగలమూక [illegible] గాయపడి [illegible] పోలీసువారు గాయపడిన ఒక బందిపోటుదొంగను మాత్రము పట్టుకొనగల్గిరి

సిరోహి మహారాజుగారి శృంగార విలాసము!

ముసల్మానుస్త్రీని మోహించి ఇస్లాంమతము స్వీకరించుట?

మే ౫వ తేదినాటి "ప్రెస్సుఇండియా" పత్రికలో సిరోహి సంస్థానములలో రాజాగారినిగూర్చి ఒక బహిరంగలేఖ వేయబడియున్నది, లేఖలో మహారాజుగారు "సిగ్గులేని రాజా" అని సంబోధింపబడినారు. వారు హిందూరాజాగానుండి గుణము మంచిదిగాని ఒక మహమ్మదీయ యువతిని తగులుకొనుట యుక్తముకాదని బహిరంగలేఖ మహారాజును హెచ్చరించుచున్నది మహారాజుగారు ఢిల్లీలో నుండగా ఇస్లాం మతమును స్వీకరించినారను ఒకవదంతి లేఖలో పేర్కొనబడినది ఇస్లాంమతముపమేహేతుకమైనదానిని మెచ్చుకొని ప్రతివారికిని అమోదింపవగినదే యైనను, ఎవరివరి మనస్సునుబట్టి మతమునుస్వీకరించుటకు తనకే యాక్షేపణ లేకున్నను "మీరుమోహించిన ముసల్మాను యువతిని సంతృప్తిపరచుటకై మీరు యిస్లాంమత స్వీకారమొనర్చుటసరియైనది కాదని నాయాక్షేపణ" అని లేఖలోగలదు లేఖవ్రాసినవాడు తాను అయువలకే మహారాజుగారు వ్రాసినజాబులను కొన్నింటిని చూచుట తటస్థించినదని చెప్పుచు పాఠకులవినోదార్థము వాటిలోకొన్నింటిని యీసారి సంచికలలో ప్రకటించెదనని చెప్పుచున్నాడు తుదకు లేఖలోమహారాజుగారిగూర్చి, మీవయస్సునుబట్టియు మీహోదాను బట్టియు చూడ సంస్థానాధిపతుల కందరికిని మీరుఅపకీర్తిని తెచ్చుచున్నారని నేనుదాచుకొనక చెప్పవలసియున్నది, అను అభిప్రాయ మీయబడినది

౭ మంది ఏకముగా దూరగలనోరు

బ్రహ్మాండమగు తిమింగిలము

సముద్రతీరమునందు కోలంబోవద్ద ఒక బ్రహ్మాండమగు చచ్చిన తిమింగిలము వడ్డుకు కొట్టుకొనివచ్చెను కుళ్లిపోయి కొన్ని భాగములు శిథిలమగుటచే దీనిజాతిని శాస్త్రజ్ఞులు నిర్ణయింపజాలకున్నారు నోరు తెరచుకొన్నచో ఏడుగురు మనుష్యులు వరుసగా నుండి దూరవచ్చును వాల్లకైనా తల శరీరములోని కొంతభాగము శిథిలముగా యున్నవి ఇతరభాగము లింకను నీటిలోనేయున్నవి.

వింతలు, విశేషములు

యుద్ధములో పారిపోయినవానికి ధీరుడనుప్రసిద్ధి

విలోపామవాసం గ్రామమునందు ౧౯ [illegible] మెంబ్లెట్టను దేశీయుడొకడు ఫ్రాంసులో ఒకపట్లాలమునకు సేవాపలగా నియమింపబడెను కాని అతడు యుద్ధరంగమున భయపడుటచే మరణశిక్షకు పాత్రుడయ్యెను అదృష్టవశమున శాకపరాను స్త్రీ సాయముచే ప్రాణములతో పారిపోయి ఫ్రెంచి పారెసులీజెవలో చేరెను ఒకసారి వర్దనువద్ద ఒకముఖ్యలేఖ మరణరంగమునుండి అరమైలు దూరములోనున్న సేనానికివ్వవలసియుండెను. ౧౧ మంది వరుసగా ప్రయత్నించి శత్రువుల గుండ్లదెబ్బలకు చనిపోయిరి కడపటనితడు బయలుదేరి ౩ గుండుదెబ్బలతో సేనానిపదములవద్ద మూర్ఛపడిపోయెను, ఆలేఖసేనానికి చేరెను ఇతడు మహాధీరుడని సర్వసేనాని మార్షల్ ఫాషుగారు ప్రశంసించిరి

భూమిమీదనిలువలేని ౧౮ ఏండ్లబాలుడు

మే ౯వ తేది కొచ్చినుకును రేవుస్టేషను ఎర్నాకులము వచ్చుచుండగా నట్టేట ఈదుచుండు ౧౮ ఏండ్లబాలుని బలవంతముగా స్టీమరుపై ఎక్కించితెచ్చి పోలీసులకప్పగించిరి ఇతడు మళయాళమున మాట్లాడును. భూమిమీదసరిగా నిలువలేడు సాధారణపు భోజనమును కొద్దిగాతిని పచ్చిచేపలను ఆసక్తితోతినెను. వీటిలోని బురదవలసిన యిసుకనతడు జీర్ణింపచేసికొనగలడు అతడుచెప్పిన ప్రకారము అతనివింత చరిత్రయిది ఆరేండ్లక్రిందట అతనికి మశూచికముపోసినప్పుడు, అతడు చనిపోయెనని తలచి అతనితల్లిదండ్రులతని నిగోనెసంచిలోకట్టి అల్వాయినదిలో వేసిరి అప్పుడతనికి ౩ తలలదేవత కనుపించి అదిమొదలాతని నీటిలోనేయుండుమనిచెప్పి అతనిని విడిపించెనట అప్పటినుండి అతడు నీళ్లలోనే యుండెనట రాత్రులలో తలనుబడ్డునపెట్టి శరీరమును నీళ్లలోయుంచి నిద్రపోవును అల్వాయినదిలోనుండి ఏదోలోకిపోయి ఆరేండ్లనుండి అక్కడనే యుండెనట

దొంగతనములో పావురముసహాయము

సహారాన్పూరు సిగరెట్ ఫాక్టరీలోని పనిచేయువారలు స్వాతంత్రమిచ్చినప్పుడు పోవునపుడు జవానులు పరీక్షచేసెదరు వారిలో నొకనికి పెంపుడుపావుర మొకటియున్నది దాని యజమాని దానిని ఫాక్టరీకి తీసుకొనివచ్చి దానిమెడకు రెండు సిగరెట్ పెట్టెలు కట్టును పిమ్మట అదివానియింటికి తప్పుమీద్రవాలను వాటినమ్మగా అరణాలువచ్చును ఇట్లుజరుగుచుండగా ఒకరోజు వాడు దురాశచే మూడుపెట్టెలకట్టెను ఆబరువువలన పావురము ఫాక్టరీ ఆవరణలో దిగగా యజమాని పట్టుబడియెను అతనిని పోలీసుల స్వాధీనముచేసిరి.

విల్లుపురపాఠశాలలో చదువుచున్న బాలరాజమ్మ అనునతనికి మెట్రిక్యులేషను పరీక్షలో ౭౫౦ మార్కులకు ౬౨౦ మార్కులువచ్చెను.

ఇంగ్లీషు అక్షరముతే తెలియని ఒక ౧౫ ఏండ్ల కన్యాబాలికను ౭ నెలలక్రిందట మెట్రిక్యులేషను పరీక్షకు పోవలయు నాశకలిగి యింటియొద్దనే ఉపాధ్యాయునివద్ద చదివి పరీక్షకు వెళ్లెను. పరీక్షలో మొదటిక్లాసులో కృతార్థురాలయ్యెను

పాము చచ్చిపడియున్న పెరుగు

డక్కా జిల్లాలో శ్రీనగరు పోలీసుస్టేషనుకు చేరిన కటియా గ్రామమున నొక కుటుంబమున యిద్దరు [illegible] పెరుగుత్రాగి వ్యాధిపొందిరి వారికి పెరుగు నమ్మినవానిని పిలిచి అడుగగా పెరుగులో దోషములేదని తెల్పుటకొరకు పెరుగుత్రాగి చనిపోయెను. తరువాత పోలీసులు పరీక్షింపగా పెరుగు అడుగున చచ్చిపోయినపాము కనుపించెను

వర్తకులకు లాభము

గోలకొండ పత్రికయందు ప్రకటనవేయించి మీవ్యవహారమునందు లాభముపొందుడు. ఈపత్రిక నిజాంరాష్ట్రమునందంతటను బ్రిటిషిండియాయందును విరివిగాప్రచారముచేయుచున్నది. ప్రకటనరేట్ల వివరములకు:— ,,మేనేజరు గోలకొండపత్రిక" హైదరాబాదు, అని వ్రాయుడు.

REG. No. N. 45

Reg. No. M. 218

(STAMP)

Printed and published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad Editor K. Balakrishna Reddy